


# విజయభాను




విశాఖపట్నం, బుధవారం 25-04-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 41 సంచిక : 219 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# పంచాయతీరాజ్ అభివృద్ధే
# తెలుగుదేశం పార్టీ ధ్యేయం

- 100శాతం ఎల్ఈడీ దీపాలు అమర్చిన జిల్లాగా తూర్పుగోదావరి
- చంద్రక్రాంతి పథకం ప్రారంభం
- ద్వారపూడిలో పలు అభివృద్ధి పనులు
- రాష్ట్రంలో నాలుగేళ్లలో వంద శాతం ఓడీఎఫ్ సాధించాం
- పోలవరంతో సస్యశ్యామలమే
- తూర్పుగోదావరి జిల్లా అధికారులకు అభినందనలు
- సీఎం చంద్రబాబు నాయుడు



ద్వారపూడి: దేశంలోనే 100 శాతం ఎల్ఈడీ దీపాలు అమర్చిన జిల్లాగా తూర్పుగోదావరి ఖ్యాతి గడించిందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా ద్వారపూడిలో నిర్వహించిన పంచాయతీరాజ్ దినోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, పంచాయతీ రాజ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైల్వేస్టేషన్ సమీపంలో కొత్తగా నిర్మించిన పై వంతెనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రారంభించారు. అక్కడ నుంచి మహాత్మాగాంధీ హోల్‌సేల్ వస్త్రదుకాణం వద్ద ఏర్పాటు చేసిన బహిరంగ తరువాయి 2లో

## వెంకయ్య నాయుడు మరో రికార్డు...!



న్యూఢిల్లీ: ఉపరాష్ట్రపతి, రాజ్యసభ చైర్మన్ వెంకయ్య నాయుడు మంగళవారం ఢిల్లీలోని రాజ్యసభ సెక్రటేరియట్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి రికార్డు నెలకొల్పారు. అధికారులు, సిబ్బంది హాజరు కోసం బయోమెట్రిక్ వ్యవస్థను ప్రవేశపెడుతూ పలు సూచనలు చేశారు. పార్లమెంటు అనుబంధ కార్యాలయాల్లో ఈ తరహా తనిఖీలు నిర్వహించడం ఇదే తొలిసారి కావడం విశేషం. రాజ్యసభ చైర్మన్ ఇలా తనిఖీలు చేపట్టడం కూడా ఎప్పుడూ జరగలేదని సెక్రటేరియట్‌లోని సీనియర్ అధికారులు చెబుతున్నారు.

తనిఖీల అనంతరం వెంకయ్య నాయుడు సెక్రటేరియట్ తరువాయి 2లో

## ఉత్తరాంధ్ర తీరంలో అలజడి.. సునామీ హెచ్చరికలు!



కాకినాడ, విశాఖపట్నం: : తూర్పు గోదావరి జిల్లాకు సునామీ హెచ్చరికల నేపథ్యంలో విశాఖపట్నంలోని తుపాను హెచ్చరికల కేంద్రం స్పందించింది. సముద్రంలో భూకంపాలు వచ్చినప్పుడు మాత్రమే సునామీ హెచ్చరికలు జారీచేస్తారని, ప్రస్తుతం సముద్రంలో భూకంపాలు రాలేదని స్పష్టం చేసింది. హిందూ మహాసముద్రంలో గాలుల తీవ్రత వల్లే కెరటాల ఉధృతి 3 నుంచి 4 మీటర్ల ఎత్తు వరకు మరో 24 గంటలపాటు ఎగిసిపడే అవకాశముందని పేర్కొంది. మత్స్యకారులు, తీరప్రాంత ప్రజలు అప్రమత్తంగా తరువాయి 2లో

## ఆర్థిక ప్రపంచీకరణ విస్తరించాలి



### భారత విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్

బీజింగ్ : వాణిజ్యపరమైన అడ్డంకులు కొత్తగా వస్తున్న నేపథ్యంలో భారతదేశం తన గళాన్ని గట్టిగా వినిపించింది. మంగళవారం బీజింగ్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ విదేశాంగ మంత్రుల మండలి సమావేశంలో తరువాయి 2లో

## మే మొదటివారంలో జనసేన సభ




హైదరాబాద్: జనసేన పార్టీ మే మొదటి వారంలో తెలంగాణలో బహిరంగ సభ నిర్వహించనుంది. కరీంనగర్‌లో నిర్వహించబోయే ఈ సభకు పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ హాజరవుతారని పార్టీ వర్గాలు వెల్లడించాయి.

పవన్ ఇటీవల తెలంగాణలో పర్యటించిన సంగతి తెలిసిందే. కొండగట్టు ఆంజనేయ స్వామి ఆలయం నుంచి పర్యటన ప్రారంభించిన పవన్ క్షేత్రస్థాయిలో అభిమానులు, ప్రజలతో మమేకమై తరువాయి 2లో

## మహిళలపై దాడి అమానుషం



గన్నవరం : విజయనగరంలో అంగన్‌వాడీ వర్కర్లపై లాఠీఛార్జ్‌ను ప్రతిపక్ష నేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఓ వైపు మహిళా సాధికారిత అని మాట్లాడుతూ... మరోవైపు మహిళలపై దాడి చేయడం అమానుషమని ఆయన అన్నారు. తెలంగాణలో అంగన్ వాడీ వర్కర్లకు జీతాలు పెంచారని, ఏపీలో పెంచకపోవడం మీకు సిగ్గుగా లేదా? అంటూ వైఎస్ జగన్ ట్విటర్ వేదికగా ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఈ మేరకు ఆయన మంగళవారం ట్విట్ చేశారు.

కాగా న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు కదం తొక్కారు. జిల్లా కేంద్రంలోని ఐసీడీఎస్ కార్యాలయాన్ని ముట్టడించారు. అయితే వారిని ఎక్కడికక్కడ అడ్డుకుంటూ అంగన్‌వాడీ వర్కర్లపై పోలీసులు లాఠీఛార్జ్ చేశారు.

## ఉక్కపోతతో ఊరట



విశాఖపట్నం: అకాల వర్షాలతో మంగళవారం విశాఖ నగర ప్రజలు ఊరట చెందారు. నిన్న మొన్నటి వరకు సుమారు 42, 43 డిగ్రీల సెంటీగ్రేడ్ ఉక్కపోతతో విశాఖ ఉడికిపోతున్న తరువాయి 2లో

## 'గవర్నర్‌తో చంద్రబాబు భేటీ.. దేనికి?'



హైదరాబాద్ : ఆంధ్రప్రదేశ్ కోసం ఈ నాలుగేళ్లలో ఏనాడైనా కేంద్రాన్ని నిలదీశారా? అని వైఎస్సార్ సీపీ కీలక నేత బొత్స సత్యనారాయణ, సీఎం చంద్రబాబు నాయుడిపై మండిపడ్డారు. వైఎస్సార్ సీపీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. చంద్రబాబు వైఖరిపై అనుమానాలు వ్యక్తం చేశారు. అసలు ఉన్నపళంగా తరువాయి 2లో




# గ్రామాభివద్ధిలో సర్పంచ్‌లు పోటీపడాలి

### గ్రామపంచాయతీ కార్యాలయం పార్లమెంటు భవనంతో సమానం

### ఘనంగా పంచాయతీరాజ్ దివోత్సవం .. జిల్లా పరిష్తా చైర్‌పర్సన్ బాలం భవానీ భాస్కర్



విశాఖపట్నం: గ్రామస్దాయిలో పంచాయతీ కార్యాలయానికి చాలా ప్రాముఖ్యత వుందని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ లాలం భవానీ భాస్కర్ తెలిపారు. మంగళవారం జాతీయ పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన కార్యక్రమానికి జడ్‌పి చైర్‌పర్సన్ ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పూజ్య బాపూజీ కన్న కలలు నిజం కావాలంటే గ్రామపంచాయతీ వ్యవస్థ పరిపుష్టంగా ఉండాలని అన్నారు. 14వ ఫైనాన్స్ నిధులను నేరుగా పంచాయతీల ఖాతాలోనే వేయడంతో అవి పునర్ వైభవాన్ని సంతరించుకుంటున్నాయని అభిప్రాయపడ్డారు. స్థానిక సంస్థల రిజర్వేషన్లవల్ల మహళలలో సగభాగం ఎన్నికైనారని అన్నారు. పంచాయతీల అభివృద్ధిలో పోటీపడి జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు పొంది అవార్డులనందుకోవాలని అన్నారు. ఉపాది హామీలతో సర్వతో ముఖాభివృద్ధి సాధించాలని అన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన మహిళలకు ప్రతిభా అవార్డులను అందజేశారు. విశిష్ట అతిధిగా హాజరైన విశాఖ పార్లమెంటు సభ్యుడు కంభంపాటి హరిబాబు మాట్లాడుతూ పంచాయతీల అభివృద్ధికి ఆహర్నిశలు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా గ్రామాల్లో రహదారుల అభివృద్ధికి పాటుపడాలని తెలిపారు. ఉపాధి హామీ పథకం కింద కేంద్రం 95 శాతం నిధులను అందిస్తోందని ఈ అవకాశాన్ని వినియోగించుకుని రాష్ట్రం ముందుకు సాగాలని కోరారు. గ్రామ స్థాయిలో వ్యాపారాలు చేసుకునేందకు వ్యాపారస్తులకు ముద్రా రుణాలను విరివిగా బ్యాంకులు అందజేయాలని కోరారు.

జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ జి. సృజన మాట్లాడుతూ పంచాయతీల స్వపరిపాలనతోనే సుపరిపాలన సాధ్యమని ప్రత్యేక అధికరణ ద్వారా అధికార వికేంద్రీకరణకు చట్టం చేసిన దినం అయినందున ప్రతి సంవత్సరం ఏప్రిల్ 24న జాతీయ పంచాయతీ దినంగా జరుపుకుంటున్నామని అన్నారు. అన్ని గ్రామలకు అభివృద్ధి చేరువ కావాలంటే ముఖ్యంగా సర్పంచ్‌లందరూ జ్ఞానాన్ని పొందాలని సూచించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా పని చేస్తే గ్రామ స్వరాజ్యం బలపడుతుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్దాయిలో ఉత్తమ సేవలందించిన ముగ్గురు సర్పంచ్‌లకు, కార్యదర్శులకు, మండల స్దాయిలో 39 మంది సర్పంచ్‌లకు, కార్యదర్శులకు, ఆరుగురు విస్తరణాధికారులకు, డివిజనల్ పంచాయతీ అధికారి బి. మోహనరావుకు ప్రతిభా పురస్కారాలను అందజేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిషత్ సిఇఓ జయప్రకాష్ నారాయణ్, డిపిఓ కృష్ణకుమారి, గ్రామీణ నీటిసరఫరా, పంచాయతీరాజ్ ఎస్ఇలు మెహర్ ప్రసాద్, వేణుగోపాల్, జడ్పీటీసీలు, ఎంపీపీలు, సర్పంచ్‌లు , ఎంపిడిఓలు హాజరైనారు.

# చంద్రన్న పెళ్లికానుక పథకాన్ని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అమలు చేయాలి

### జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ జి.సృజన



విశాఖపట్నం: చంద్రన్న పెళ్లికానుక పథకాన్ని ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అమలు చేయాల్సిందిగా జిల్లా ఇన్‌చార్జి కలెక్టర్ జి.సృజన సంబంధిత అధికారులకు సూచించారు. మంగళవారం జెసి ఛాంబర్‌లో చంద్రన్న పెళ్లికానుక సింగల్ డెస్క్ సమన్వయ కమిటీ సమావేశాన్ని ఛైర్మన్ హోదాలో నిర్వహించారు. పథకం ఏర్పడిన తరువాత మొదటిసారి నిర్వహించిన ఈ కమిటీలో సభ్యులుగా ఎస్‌సి, బిసి, మైనార్టీ, సంక్షేమ అధికారులు, డిఆర్‌డిఎ, యుసిడి, మెప్మా పీడీలు, డిపిఓ ఉన్నారు.

ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కులాంతర వివాహం చేసుకొనే షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, బీసీ, మైనార్టీలతో పాటు ఆర్థికంగా వెనుకబడిన నిరుపేద వర్గాలకు చెందిన యువతలు వివాహం చేసుకుంటే వారికి ఆర్థిక సహాయాన్ని అందించే విధంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యక్రమం అన్నారు. ఏప్రిల్ 20వతేదీ నుండి ఈ పథకాన్ని అమలులోనికి తీసుకురావడం జరిగిందని, మే 4వతేదీ నుండి వివాహం నిమిత్తం 1100, మీ సేవ కేంద్రం, మొబైల్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చునన్నారు. ప్రతి మండలానికి ముగ్గురు చొప్పున కల్యాణ మిత్రలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. పెళ్లినాటికి అమ్మాయి వయస్సు 18, అబ్బాయి వయస్సు 21 సంవత్సరాల వయస్సు నిండాలన్నారు. వారి ఆధార్ నెం., ప్రజాసాధికార సర్వేలో పేర్లు నమోదై యుండాలన్నారు. ఈ కమిటీకి కన్వీనర్‌గా వ్యవహరిస్తున్న సాంఘీక సంక్షేమశాఖ డిడి రమణమూర్తి మాట్లాడుతూ ఇప్పటికీ సుమారు 664 దరఖాస్తులు వచ్చాయని, వాటిలో గిరిజన ప్రాంత మండలాల నుండి 164 వచ్చాయన్నారు. వధూవరులకు సంబంధించి రేషన్‌కార్డు, కుల ధృవీకరణ పత్రం, వయస్సు, వికలాంగులైతే సదరన్ సర్టిఫికేట్, ఆధార్ నెం., సెల్‌ఫోన్ నెంబర్‌లను సమర్పించాల్సి వుంటుందన్నారు.

ఈ సమావేశంలో జెసి-2 డా.సిరి, డిఆర్‌డిఎ, యుసిడి, మెప్మా పీడీలు సత్యసాయి శ్రీనివాస్, శ్రీనివాసన్, వాణికృష్ణ, డిపిఓ కృష్ణకుమారి, నాగేశ్వరరావు, రామారావు, మైనార్టీ వెల్ఫేర్, వికలాంగ సంక్షేమశాఖ ఎడిలు, చంద్రన్న పెళ్లికానుక జిల్లా ప్రాజెక్టు మేనేజర్ రత్నప్రభ తదితరులు హాజరైనారు.

## ఈనెల 24 గురుకుల ప్రవేశ పరీక్షా ఫలితాలు

విజయనగరం: ఆంధ్రప్రదేశ్ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయ సంస్థ తాడేపల్లి , గుంటూరు జిల్లాలవారు ఈ నెల 8వ తేదీన 5వ తరగతి ఎప్రవేశ పరీక్షలు నిర్వహించడం జరిగిందని ఎపిఎస్‌డబ్ల్యుఆర్‌ఇఐఎస్ జిల్లా కో-ఆర్డినేటర్ బి.చంద్రవతి తెలిపారు. ఎపిజిపిసిఇటి-2018 ద్వారా సాంఘిక సంక్షేమ, వెనుకబడిన, గిరిజన సంక్షేమ గురుకులాల ప్రవేశం కోసం ఫలితాలుఈ నెల 24వ తేదీన డబ్ల్యుబడబ్ల్యుబడ్ల్యుఆర్ ఇఐఎస్.ఐఎన్‌ఎఫ్ఓ మరియు ఎసిజిపిసిఇటి, ఎపిసిఎఫ్ఎస్-ఎస్.ఐఎన్ వెబ్‌సెట్లు పొందుపర్చమని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులు వారి ఒరిజనల్ ధృవపత్రాలతో వారకి కేటాయించిన పాఠశాల ప్రధానాచార్యులను సంప్రదించి ఈ నెల 30వ తేదీలోగా ప్రవేశం పొందవచ్చునని తెలిపారు.

## ఉక్కపోత నుంచి కుండపోత



విజయనగరం: గత రెండు రోజులుగా ఉష్ణోగ్రతలుతీవ్రంగా పెరిగాయి. దాంతో అనేకమంది వృద్ధులు పిల్లలు ఉక్కపోతతో విలవిల్లాడారు. ఇక తప్పదు మనకు ఎండబాధ అని నీరసించిపోయారు. కొందరు వడదెబ్బ కుగురై చికిత్సలు పొందుతున్నారు. ఈ రోజు నగరానికి ఉపసమనం మధ్యాహ్నం ఒక్కసారిగా నల్లటిమేఘాలు కమ్మి ఒక్కసారిగా కుండపోతగా వర్షం కురిసింది. దాంతో వాతావరణం చల్లబడి సేద తీరారు. సుమారు గంటవరకు మధ్యాహ్నం 1గంట నుంచి ఎడతెరిపి లేకుండా గాలులతో భీభత్సం సృష్టించింది. చాలామేరకు రోడ్లు జలమయం అయ్యాయి.

# దర్యాప్తులో ఉన్న అదృశ్యం కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టండి

### మాసాంతర నేర సమీక్షా సమావేశంలో జిల్లా ఎస్పీ జి. పాలరాజు



విజయనగరం : జిల్లా పోలీసు కార్యాలయంలో మాసాంతర నేర సమీక్షా సమావేశాన్ని మంగళవారం జిల్లా ఎస్పీ జి. పాలరాజు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జి. పాలరాజు మాట్లాడుతూ అదృశ్యం అయిన బాలికలు, బాలురు, మహిళలు, మగవారి కేసులపట్ల ప్రత్యేక దృష్టి పెట్టాలని, ఈ కేసుల దర్యాప్తుల్లో మానవీయ కోణంలో ఆలోచించి, వారిని కనుగొనేందుకు శక్తి వంచన లేకుండా పనిచేయాలన్నారు. వివిధ పోలీసు స్టేషనుల్లో నమోదైన అదృశ్యం కేసులను జిల్లా ఎస్పీ సమీక్షించి, వారిని కనుగొనేందుకు జాతీయ, రాష్ట్ర నేర జాబితా, సిసిటిఎన్ఎస్ (కంప్యూటరు)

పరిజ్ఞానాన్ని వినియోగించుకోవాలన్నారు. నేర జాబితాల్లో నిక్షిప్తమైన గుర్తు తెలియన మృత దేహాల ఫొటోలతో అదృశ్యం అయిన వ్యక్తుల ఫొటోలను కంప్యూటరు పరిజ్ఞానంతో సరిపోల్చి, వాటితో జతపడిన కేసులలో చర్యలు చేపట్టాలన్నారు. ఎటిఎంలు, బ్యాంకులలో జరిగిన మోసాల కేసులను, ఆన్‌లైను కొనుగోలుతో జరిగినమోసాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఇటువంటి కేసులలో వచ్చిన ఫిర్యాదులపై తక్షణమే స్పందించినట్లుయితే ఫిర్యాదుదారుడు ఆర్థికంగా మరింత నష్టపోయే అవకాశాలును తగ్గించవచ్చునన్నారు. నాన్ బెయిలబుల్ వారంట్లుదారులను వెంటనే అరెస్టు చేసి, కోర్టులలో హాజరుపర్చాలన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది క్రమశిక్షణతో పనిచేయాలని, ప్రజలకు సేవలందించడంతోనే పోలీసుశాఖకు మంచి పేరు తీసుకురావచ్చునన్నారు. బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించినవారిపైన, మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపైన, రహదారి నిబంధనలు అతిక్రమించినవారిపైనా, పట్టణాలలో న్యూసెన్సు సృష్టించేవారిపైనా కేసులు నమోదు చెయ్యాలని పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. రాత్రి గస్తీని మరింతగా పెంచాలని, దొంగతనాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, అనుమానితులు, తరుచూ నేరాలను పాల్పడేవారిపైనా హిస్టరీ షీటులు తెరవాలని, వారిపైన మరింత నిఘా పెంచాలన్నారు. అదే విధంగా గొలుసు దుకాణాల ద్వారా మద్యం విక్రయించే వారిపైనా, ఖైనీ, గుట్కాలను విక్రయించే వారిపైనా, ఇసుక అక్రమ రవాణాకు పాల్పడేవారిపైనా కేసులను నమోదు చెయ్యాలన్నారు. అనంతరం, గత మాసంలో నమోదు అయి, దర్యాప్తులో ఉన్న కేసులను, తీవ్రమైన, చిన్న తరహా కేసులను సమీక్షించి, దర్యాప్తు చేస్తున్న పోలీసు అధికారులకు జిల్లా ఎస్పీ జి.పాలరాజు తగిన సూచనలు, సలహాలను ఇచ్చి దర్యాప్తు అధికారులకు మార్గ నిర్ధేశం చేసారు.

## 26న పిఆర్, ఐటి మంత్రి నారా లోకేష్ పర్యటన

విజయనగరం : రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి నారా లోకేష్ ఈనెల 26న జిల్లాలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్సవాలు చేస్తారని జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. 26వ తేదీ ఉదయం 9.20 గంటలకు పార్వతీపురం కలెక్టర్ క్యాంపు కార్యాలయానికి చేరుకుంటారు. 9.30 గంటలకు యూత్ శిక్షణా కేంద్రానికి చేరుకుని అక్కడ శిక్షణ పొందుతున్న యువతతో ముచ్చటిస్తారు. ఉదయం 10.15 గంటలకు ఐటిడిఎ కార్యాలయానికి చేరుకుంటారు. 10.20గంటలకు నూతన ఐటిడిఎ కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. 10.45 గంటలకు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానానికి చేరుకుని అక్కడ బహిరంగ సభలో పాల్గొంటారు. సాధికార మిత్రలతో ముచ్చటిస్తారు.

బలిజిపేట జూనియర్ కళాశాల ప్రారంభోత్సవం, బలిజిపేట మండలం గాదెలవలస వసతిగృహానికి, ఉన్నత పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. అనంతరం లబ్ధిదారులకు ఆస్తుల పంపిణీ చేస్తారు. ఆ తరువాత కలెక్టర్ క్యాంపు కార్యాలయానికి చేరుకుంటారు. మధ్యాహ్నం 2.30 గంటలకు కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి బయలుదేరి పార్వతీపురం మండలం జిల్లేడువలస గ్రామం చేరుకుని జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో నిర్మించిన రహదారులను పరిశీలిస్తారు.

మధ్యాహ్నం 4.10 గంటలకు జోగింపేట గిరిజన సంక్షేమ స్కూల్ ఆఫ్ ఎక్స్‌లెన్స్‌కు చేరుకుని అక్కడ నిర్మించనున్న మినీ ఆడిటోరియం పనులకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం విశాఖపట్నం బయలుదేరి వెళతారు.

## గ్రామాభివృద్ధికి కృషి చేసిన నలుగురికి సత్కారం

మెంటాడ : మండల పరిషత్ కార్యాలయం ఆవరణలో మంగళవారం జరిగిన పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా అమరాయివలస బుచ్చిరాజుపేట పంచాయితీల సర్పంచ్‌లు వై.రామునాయుడు, తాడ్డి సింహాచలంలతో పాటు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు వై.రామచంద్ర, జి.ప్రతిమాదేవిలను ఘనంగా దుశ్శాలువలతో సత్కరించారు. గ్రామాభివృద్ధిలో సర్పంచ్‌లు కీలక భూమిక పోషించడం జరిగిందని, ఇంటి పన్నులు తదితర పనులలో చురుకుగా విధులు నిర్వహించిన కార్యదర్శులను సత్కరించడం జరిగిందని సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు ఎస్.గురునాయుడు కొనియాడారు. గ్రామాభివృద్ధికోసం పాటు పడిన వారికి మంచి గుర్తింపు ఉంటుందని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శులు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రెడ్డి రాజగోపాల్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ది గోల్డెన్ హెరిటేజ్ వితరణ

విజయనగరం: ది గోల్డెన్ హెరిటేజ్ ఆఫ్ విజయనగరం ఫేస్‌బుక్ గ్రూప్ 3వ వార్షికోత్సవ సందర్భంగా మంగళవారం పట్టణంలో మహాజన్‌రాయ్ పేర్ట సత్తయ్యశెట్టి స్మారక స్కూల్ ఆఫ్ డఫ్ అండ్ డమ్ విద్యార్థులకు ఒక్కొక్కరికి 6వేల రూపాయల చొప్పున చెక్కులను అందించారు.


GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION

VIZAG ...ahead

'e' Procurement Tender Notice No.07/2018-19/E.E-IVA/D.B/GVMC, Dt:23-04-2018

| | | |
|---|---|---|
| 01. Number of Works | : | 17 Nos |
| 02. Value of Works | : | Rs.44,64,323.00 |
| 03. Down Loading Starting Date | : | 24-04-2018 @ 5.00 PM |
| 04. Down Loading End Date | : | 09-05-2018 @ 3.00 PM |
| 05. Last date for submission of bids | : | 09-05-2018 @ 4.00 PM |
| 06. Technical bid Opening Date | : | 09-05-2018 @ 5.00 PM |

Note:For any other details required in respect of above tender notice, please contact E.E-IV before applying for tender schedules and visit us: @ www.apeprocurement.gov.in website.

For COMMISSIONER

స్వచ్ఛ ఆంధ్ర — స్వచ్ఛ విశాఖ

ఇంటింట మరుగుదొడ్డి - బహిరంగ మల విసర్జనకు స్వస్తి


## వ్యాపార రంగ అభివృద్ధితోనేప్రాంతీయ అభివృద్ధి

### ఎమ్మెల్యే మీసాల గీత

విజయనగరం : వ్యాపార రంగ అభివృద్ధిపైనే ప్రాంతీయ అభివృద్ధి ఆధారపడి ఉంటుందని స్థానిక ఎమ్మెల్యే మీసాల గీత పేర్కొన్నారు. మంగళవారం బాలాజీ వస్త్రమార్కెట్ వ్యాపారుల సంక్షేమ సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే మీసాల గీత వస్త్ర వ్యాపారులను ఉద్దేశించి ప్రసంగిస్తూ వ్యాపార రంగానికి విజయనగరం కేంద్ర బిందువని పేర్కొన్నారు. వస్త్రాలు, పంప్‌సెట్ విడిభాగాల తదితర టోకు వ్యాపారానికి ఒరిస్సా తదితర ప్రాంతాల నుంచి ఇక్కడికి వచ్చి కొనుగోలు చేస్తారన్నారు. శ్రీకాకుళం, ఒడిస్సా మొదలుకొని విశాఖ వరకూ కొనుగోలుదారులు నాణ్యమైన వస్త్రాలకోసం ఇక్కడకు వస్తారన్నారు. వ్యాపారరంగ అభివృద్ధిలో సౌకర్యాల కల్పన కోసం ప్రభుత్వ సహకారం అందిస్తామన్నారు. వ్యాపారుల సమస్యలను తెలియజేస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. హోల్‌సేల్ మార్కెట్ భవన నిర్మాణానికి దాదాపు 20 సంవత్సరాల క్రితం కృషి చేసిన వారిని ఈ సందర్భంగా సత్కరించారు. ప్రవీణ్ అంచాలియా నూతన అధ్యక్షునిగా, ఉపాధ్యక్షులుగా పి.వి.రామారావు, అరవింద్ కుమార్ మోడి, కార్యదర్శిగా బి.వెంకటరావు, సహాయ కార్యదర్శిగా నిర్మల్‌కుమార్ పొక్రానా, బి.నాగప్రకాష్, కోశాధికారిగా కె.వేణు, మెంబర్ డైరెక్టర్లుగా దిలీప్‌కుమార్‌జైన్, కె.శ్రీనులు ప్రమాణ స్వీకారం చేశారు. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు నాగేశ్వరరావు వస్త్ర వ్యాపార సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఉప్పు ప్రకాష్, వస్త్ర వ్యాపారులు పాల్గొన్నారు.

**మొదటి పేజీ తరువాయి**

## వెంకయ్య నాయుడు మరో రికార్డు...!

సీనియర్ అధికారులతో సమావేశమయ్యారు. రాజ్యసభ సిబ్బందిపై ఉండే పనిభారం గురించి తనకు తెలుసుననీ.. సెలవుల్లో, ఆఫీసు వేళలు ముగిసిన తర్వాత సైతం సిబ్బంది కష్టపడుతుంటారన్నారు. ప్రత్యేకించి పార్లమెంటు సమావేశాల సందర్భంగా వారికి పని ఒత్తిడి ఎక్కువగా ఉంటుందన్నారు. అయితే విధి నిర్వహణలో బాధ్యతతో పాటు జవాబుదారీ తనాన్ని ప్రోత్సహించేందుకే బయోమెట్రిక్ హాజరు విధానాన్ని ప్రవేశపెట్టినట్టు వెంకయ్య వివరించారు.

## ఉత్తరాంధ్ర తీరంలో అలజడి.. సునామీ హెచ్చరికలు!

ఉండాలని, ఉత్తర కోస్తాపై ఈ ప్రభావం ఎక్కువగా ఉంటుందని తుపాను హెచ్చరికల కేంద్రం తెలిపింది. భారత తూర్పు తీరప్రాంతంలో అల్లకల్లోల పరిస్థితుల నెలకొన్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని తీర ప్రాంతానికి సునామీ హెచ్చరికలు జారీ అయ్యాయి. దీంతో ఉత్తరాంధ్ర తీరంలో తీవ్ర అలజడి నెలకొంది. ఈ నెల 25 నుంచి వాతావరణంలో మార్పులు ఉంటాయని, ఒకటిన్నర మీటరు నుంచి రెండు మీటర్ల ఎత్తులో అలలు ఎగసిపడతాయని భారత జాతీయ సముద్ర సమాచార కేంద్రం (ఇన్‌కాయిస్) తెలిపింది. ఇన్‌కాయిస్ జారీచేసిన సునామీ హెచ్చరికలు తూర్పు గోదావరి జిల్లా కేంద్రానికి చేరడంతో సిబ్బంది అప్రమత్తమైంది. సముద్రంలోని అల్లకల్లోల పరిస్థితుల నేపథ్యంలో తూర్పు గోదావరిలోని రాజమండ్రిలో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. భారీ ఈదురుగాలులతో కూడిన వర్షం కుర్తుస్తోంది. నగరంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

తూ.గో. జిల్లాకు పిడుగు హెచ్చరిక

జిల్లాలో శంఖవరం, ప్రత్తిపాడు, మారేడుమిల్లి, రౌతులపడి, వరరామచంద్రపురం, కాకినాడ, పిఠాపురం, ఉప్పాడ తదితర ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశం ఉందని,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ హెచ్చరించింది. దయచేసి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, సురక్షితమైన భవనాలలో ఆశ్రయం పొందాలని సూచనలు చేసింది.

## పంచాయతీరాజ్ అభివృద్ధే టీడీపీ ధ్యేయం

సభ వద్దకు చేరుకున్నారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శించిన అనంతరం చంద్రక్రాంతి పథకాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ.. తూర్పుగోదావరి జిల్లా వందశాతం ఎల్‌ఈడీ దీపాలు అమర్చిన జిల్లాగా రికార్డు సృష్టించేందుకు సహకరించిన అధికారులకు అభినందనలు తెలిపారు. అక్టోబర్ 2 నాటికి 27 లక్షల ఎల్‌ఈడీ వీధి దీపాలు ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో నాలుగేళ్లలో వంద శాతం ఓడీఎఫ్ సాధించామన్నారు. రూ.4,500కోట్లు ఖర్చు పెట్టి మరుగుదొడ్లు నిర్మించినట్లు చెప్పారు. పట్టణ ప్రాంతాల్లో చెత్త నుంచి విద్యుత్ తయారుచేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా 28వేల కిలోమీటర్ల మేర సిమెంట్లు రోడ్లు నిర్మించామన్నారు. పోలవరం ప్రాజెక్టు పూర్తయితే రాష్ట్రం సస్యశ్యామలంగా మారుతుందని.. కొన్ని లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందన్నారు. తూర్పుగోదావరి జిల్లాలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించే బాధ్యతను తాను తీసుకుంటానని చంద్రబాబు హామీ ఇచ్చారు. వర్షపు నీటిని భూగర్భ జలాలుగా మారుస్తున్నామని.. నదుల అనుసంధానంతో ముందుకెళ్తున్నామన్నారు. రాష్ట్రంలో పేదల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఏదైనా ప్రమాదంలో కుటుంబ పెద్ద చనిపోతే ఆ కుటుంబం అనాధ కాకూడదని చంద్రన్న బీమా పథకం చేపట్టామన్నారు. ప్రజల ఖర్చులు తగ్గించి.. ఆదాయం పెంచేందుకు ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు.

## ఆర్థిక ప్రపంచీకరణ విస్తరించాలి

భారత విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్ మాట్లాడుతూ రక్షణ వాదాన్ని దాని అన్ని రూపాల్లోనూ తిరస్కరించాలని పిలుపునిచ్చారు. ముఖ్యంగా అమెరికాలో విస్తృతమవుతున్న వాణిజ్యపరమైన అడ్డంకుల నేపథ్యంలో సుష్మా ఈ పిలుపునిచ్చారు. షాంఘై సహకార సంస్థ దేశాల మధ్య చారిత్రక అనుబంధం ఉందని తెలిపారు. ఈ దేశాల మధ్య ఉమ్మడి అంశాలు చాలా ఉన్నాయన్నారు. ఈ అనుబంధాలు నిరంతరం నూతనోత్తేజం పొందుతున్నాయన్నారు. మన ఆర్థిక, పెట్టుబడుల అనుబంధాలను బలోపేతం చేయడం కోసం షాంఘై సహకార సంస్థతో కలిసి భారతదేశం నిబద్ధతతో పని చేస్తోంది. మరింత విస్తృత, కలుపుగోలు, ధర్మబద్ధ, పరస్పర ప్రయోజనాల కోసం సమతుల్యతగల ఆర్థిక ప్రపంచీకరణ జరగాలని నమ్ముతున్నాం అని తెలిపారు. నూతన పరిశోధనలు, డిజిటల్ ఆర్థిక వ్యవస్థ, శాస్త్ర, సాంకేతిక రంగాలు, ఇంధనం, వ్యవసాయం, ఆహార భద్రత వంటి రంగాల్లో సహకారం విస్తరించాలన్నారు.

చైనా దిగుమతులపై ఇటీవలే అమెరికా కఠిన ఆంక్షలు విధించిన సంగతి తెలిసిందే. అల్యూమినియం, స్టీల్‌లపై టారిఫ్‌లను విధించింది. చైనా నుంచి అమెరికా దిగుమతి చేసుకుంటున్న 1,300 రకాల ఉత్పత్తులపై ఈ టారిఫ్‌లు వర్తిస్తాయి. చైనా అనుసరిస్తున్న వాణిజ్య విధానాలను కట్టడి చేయడానికి ఈ చర్యలు తీసుకున్నట్లు అమెరికా ప్రకటించింది. దీనిపై చైనా స్పందిస్తూ తాము కూడా అమెరికా ఉత్పత్తులపై ఇదే స్థాయిలో చర్యలు తీసుకుంటామని ప్రకటించింది.

## మే మొదటివారంలో జనసేన సభ

సమస్యలు తెలుసుకున్నారు. వివిధ చోట్ల అభిమాన సంఘ నేతలు, పార్టీ నేతలతో సమావేశమై పార్టీ నిర్మాణం గురించి చర్చించారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి కేంద్రీకరించిన పవన్ దీనిలో భాగంగానే బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించినట్లు సమాచారం.

## ఉక్కపోతతో ఊరట

సందర్భంగా మంగళవారం మధ్యాహ్నం ఉరుములతో కూడిన వర్షం విశాఖ వాసులకు ఊరడింపు కలిగింది. చిరు జల్లులకు తోడు హోరుమని గాలి కూడా తోడవడంతో విశాఖ తడిచిముద్దయింది. హోరుమని గాలి వీచడంతో మధ్యాహ్నం కరెంటు కూడా ముందుజాగ్రత్త చర్యగా తీసివేశారు. దీంతో పట్టపగలే బ్యాటరీ, ఇన్‌వర్టర్ల సాయంతో లైట్లు వేసుకుని జీవనం గడపాల్సి వచ్చింది. గాలికితోడు ఉరుములు, మెరుపులు తోడు కావడంతో ఎక్కడ ఏమైందోని విశాఖ వాసులు భయకంపితులయ్యారు. రోడ్డుపైకి వచ్చి వర్షం అనుభూతిని పొందారు. యువత కొంతసేపు చిన్నపాటి వాన చినుకులకు తడిచారు. ఎప్పుడయితే గాలి ఎక్కువయిందో ఎవరి ఇళ్లకు వారు పరుగులు తీశారు. పూరిళ్లు, తాటాకుఇళ్ల పైకప్పులు గాలిపి ఎగిరి చిందరవందర చేశాయి.

## 'గవర్నర్‌తో చంద్రబాబు భేటీ.. దేనికి?'

గవర్నర్‌తో భేటీ కావాల్సిన అవసరం చంద్రబాబుకు ఎందుకొచ్చిందని బొత్స ప్రశ్నించారు. 'రాష్ట్రం కోసం ఏనాడూ ఆలోచించని చంద్రబాబు.. ఇప్పుడు మరో డ్రామాకు తెరలేపారు. కేంద్రంతో దూకుడు వద్దని గవర్నర్ సూచించినట్లు టీడీపీనే చెబుతోంది. మరోవైపు తనపై కేంద్రం కేసులు పెట్టాలని చూస్తోందంటూ చంద్రబాబు చెబుతున్నారు. కేసులు పెడితే తిరగబడాలని పైగా ప్రజలను ఆయన పిలుపునిస్తున్నారు. కర్ణాటక ఎన్నికల తర్వాత బీజేపీ గనుక బాబుపై చర్యలు తీసుకోకుంటే ఆ రెండు పార్టీలు లాలూచీ పడ్డట్లే. చీకటి ఒప్పందాన్ని ప్రజలకు చెప్పాలి. ఏపీలో టీడీపీకి నూకలు చెల్లిపోయాయి' అని బొత్స తెలిపారు.

ఏప్రిల్ 30న వంచన దినం.. బీజేపీ-టీడీపీ కలిసే ఏపీ ప్రజలను మోసం చేశాయన్న ఆయన.. ఎన్నికల ప్రచారంలో వెంకన్న సాక్షిగా ఇచ్చిన మాట తప్పారన్నారు. అందుకే ఈ నెల 30వ తేదీన వంచన దినం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు బొత్స తెలిపారు. వైఎస్సార్ సీపీ ఎంపీలతోపాటు టీడీపీ ఎంపీలు కూడా రాజీనామాలు చేసుంటే ఈ పాటికి కేంద్రం దిగొచ్చేదన్నారు. ఒక్కసారి ఓట్లేసిన పాపానికే బలహీన వర్గాలకు అణగదొక్కుతారా? అని ఆయన ప్రభుత్వంపై మండిపడ్డారు. జస్టిస్ ఈశ్వరయ్య లేఖపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేసిన బొత్స.. ఎల్లో మీడియా

మళ్లీ రాజకీయ ప్రచారంలోకి చిరు..?

ఇటీవలే చిరంజీవి రాజ్యసభ సభ్యత్వ కాలం ముగిసింది. పదేళ్ల కిందట ప్రజారాజ్యం పార్టీతో రాజకీయాల్లోకి వచ్చిన చిరంజీవి, నాటి ఎన్నికల్లో అనుకున్న విజయం సాధించలేకపోవడం, తన పార్టీని కాంగ్రెస్ లోకి విలీనం చేయడం, ప్రతిగా రాజ్యసభ సభ్యత్వం తీసుకుని, కేంద్రంలో మంత్రి పదవి పొందడం తెలిసిన సంగతులే. గత ఎన్నికలతో కాంగ్రెస్ పార్టీ చేతి నుంచి కేంద్రంలో కూడా అధికారం చేజారడంతో చిరంజీవి మాజీ మంత్రి అయ్యారు. అయితే రాజ్యసభ సభ్యుడిగా మాత్రం కొనసాగారు.

కానీ క్రియాశీల రాజకీయాలకు దూరం అయ్యారు. సినిమాల్లోకి రీ ఎంట్రీ ఇచ్చి మెగాస్టార్‌గా తన సత్తా తగ్గలేదని నిరూపించుకున్నారు. ఇక మెగాస్టార్ ఇప్పుడు తన తదుపరి సినిమాలతో బిజీగా ఉన్నారు. సమకాలీన రాజకీయ అంశాలపై స్పందించడం కూడా లేదు ఆయన. ఈ నేపథ్యంలో చిరంజీవి రాజకీయాలకు పూర్తిగా దూరం అయినట్టేనేమో అని అంతా అనుకుంటున్నారు.

కానీ.. చిరంజీవిపై కాంగ్రెస్ పార్టీకి ఇంకా ఆశలుపోలేదు. ప్రస్తుతం జరుగుతున్న కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో చిరంజీవి చేత ప్రచారం చేయించుకోవాలని ఆ రాష్ట్ర నేతలు ఉబలాటపడుతున్నారు. కర్ణాటకలో తెలుగు మాట్లాడే ప్రజలు భారీ ఎత్తునే ఉన్నారు. కొన్ని జిల్లాల పరిధిలో పూర్తిగా తెలుగు, తెలుగు సినిమాల ప్రభావం ఉంటుంది. అలాంటి చోట్ల చిరంజీవితో ప్రచారం చేయించుకోవాలని కన్నడ కాంగ్రెస్ నేతలు భావిస్తున్నారు. ఈ విషయంలో ఇప్పటికే వారు తమ ఆకాంక్షను తెలియజేశారు. ఈ మేరకు చిరంజీవి కూడా స్పందించారని ఏపీ కాంగ్రెస్ నేతలు అంటున్నారు. ఒక రోజు సుడిగాలి పర్యటన చేసి, కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ తరఫున ప్రచారం చేయనున్నారట మెగాస్టార్. కొంతమంది కాంగ్రెస్ నేతలు టీవీ షోల్లో ఈ విషయాన్ని చెబుతున్నారు.

# గెడ్డలలో ప్లాస్టిక్, ధర్మాకోల్ వేయవద్దు

- తాత్కాలిక, శాశ్వత చర్యలపై కార్యాచరణ రూపొందించండి
- గ్రేటింగ్ అమర్చడం ద్వారా ప్లాస్టిక్, ధర్మాకోల్ నిరోదిద్దాం
- ప్రజలను చైతన్యవంతం చేయండి
- జివిఎంసి కమిషనర్ హరినారాయణన్



విశాఖపట్నం: గెడ్డలలో ప్లాస్టిక్ ధర్మాకోల్ నివారణకు, తోలగించడానికి తాత్కాలిక, శాశ్వత కార్యాచరణ రూపొందించాలని జివియంసి కమిషనర్ హరినారాయణ పేర్కొన్నారు. జోన్-2, 3, 4 లలోని గెడ్డలు ద్వారా ప్లాస్టిక్, ధర్మాకోల్ కాలువలలో చేరడం వలన మురుగు ప్రవాహానికి అవరోధం ఏర్పడుతుందని కమిషనర్ అభిప్రాయపడ్డారు. అదేవిధంగా నాలుగైదు చోట్ల సముద్రంలోకి చేరడం వలన బీచ్ అపరిశుభ్రతకు నెలవుగా మారుతోందని పేర్కొన్నారు. నేవీ, పోర్టు ప్రాంతాలలో ఇబ్బందు లెదురువుతున్నాయని, రోజంతా వాటిని తొలగించడానికి అధికారులు, సిబ్బంది ఎంతో శ్రమకు లోనవుతున్నట్లు వివరించారు. వర్షాలు పడుతున్నపుడు గెడ్డలలోకి కోట్టుకు వస్తున్నాయని, అదే పోర్ట్ నేవల్ కాలువలలో పేరుకు పోతున్నాయని పేర్కొన్నారు. ఇంటింటి నుండి చెత్త సేకరణ ఖచ్చితంగా నిర్వహించడం వలన నిరోధించవచ్చునని అభిలషించారు. స్వచ్ఛ నగరానికి ప్రతీకగా విశాఖను తీర్చిదిద్దాలని కోరారు. సమస్యాత్మక ప్రదేశాలను గుర్తించి గ్రేటింగ్‌లను అమర్చడం ద్వారా ప్లాస్టిక్, ధర్మకోల్ లను నిరోధించవచ్చునని సూచించారు. గెడ్డలు, కాలువలలో చెత్త, ప్లాస్టిక్ , ధర్మాకోల్ వేయకుండా ప్రజలను చైతన్యవంతం చేయాలని పేర్కొన్నారు. కార్యాచరణ ను శనివారంలోగా రూపొందించి సమర్పించాలని ఆదేశించారు. సమావేశంలో సి.యం.ఓ.హెచ్ డా.హమంత్, యస్.ఇ వినయకుమార్, ప్రసాదరాజు, ఇఇలు గణేష్‌కుమార్, చిరంజీవి, నరశింహారావు, రాయల బాబు జోనల్ కమిషనర్ నల్లనయ్య, రమణమూర్తి, బి.చిట్టిబాబు, ఏ.యం.ఓ.హెచ్‌లు తదితరులు పాల్గొన్నారు.



# వీధి విక్రయదారుల ఉపాధి రక్షణ కల్పించాలి

## సిఐటియు ధర్నా



విశాఖపట్నం: 16వవార్డు పితాపురం కాలనీ, కళాభారతి రోడ్డులో గత 30 ఏళ్ళ నుండి తోపుడుబండ్లుపైన, రోడ్డు ప్రక్కన టిఫిన్, పండ్లు, కూరగాయల వ్యాపారం చేసుకుంటున్నారు. గత రెండు రోజుల క్రితం జివిఎంసి కమీషనర్ పర్యటించి రోడ్లుపై చిరు వ్యాపారం చేసుకుంటున్న వీధి విక్రయదారులను తొలగించారు. తోపుడుబండ్లు కార్మికుల ఉపాధిని దెబ్బతీసే చర్యలు. ఈ చర్యలను నిరసిస్తూ మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో జివిఎంసి గాంధీవిగ్రహం వద్ద ధర్నా నిర్వహించి, అనంతరం జివిఎంసి కమీషనర్‌కు వినతపత్రం అందజేసారు. ఈ సందర్భంగా సిఐటియు మద్దిలపాలెం జోన్ అధ్యక్షుడు ఎ.సింహాచలం మాట్లాడుతూ వీధి విక్రయదారులు, సంతల్లో అమ్ముకునే వారి ఉపాధికి రక్షణ కల్పించాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిందని దాన్ని అమలు చేయకుండా జివిఎంసి, పోలీస్ అధికారులు వీధి విక్రయదారులపై విరుచుకుపడ్డం సరైనది కాదన్నారు. కూరగాయలు, పళ్లు అమ్మేదగ్గర చేపలు దుకాణం ఉండటం వలన లోపటికి వచ్చి కొనేవారు లేక రోడ్లపై పెట్టుకొని అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నారన్నారు. జివిఎంసి వీరందరికీ గుర్తింపు కార్డులు కూడా ఇచ్చింది. వారికి ఉపాధి రక్షణ కల్పిస్తామని చెప్పి ఇప్పుడు తొలగించడం అన్యాయమన్నారు. నగరంలో తోపుడుబండ్లు కార్మికులందరికీ ఇటువంటి సమస్యలు ఎదురవుతున్నాయి. తక్షణమే అధికారులు వీరి ఉపాధికి రక్షణ కల్పించకపోతే రాబోయే కాలంలో పెద్దఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర కార్యదర్శి ఒమ్మి అప్పారావు, తోపుడుబళ్లు నాయకులు ఎ అప్పారావు, కె.కుమారి, దుర్గ, కోటి, కృష్ణ, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.



విశాఖ జిల్లా ఇన్‌ఛార్జి కలక్టర్ జి. సృజన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం అమె ఛాంబర్‌లో పుష్పగుచ్ఛాన్నిచ్చి జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్న జాయింట్ కలక్టర్-2 డా. సిరి, మరియు జిల్లా ముఖ్య అధికారులు

# గ్రామ దేవతలను నిర్లక్ష్యం చేస్తే అరిష్టం

- ఆలయాల అభివృద్ధి బాధ్యత దేవాదాయశాఖదే
- విశాఖ శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి మహాస్వామి



విశాఖపట్నం : రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో గ్రామ దేవతల ఆలయాలు నిర్లక్ష్యానికి గురవుతున్నాయని, ఇలా చేయడం వలన రాష్ట్రానికి అరిష్టం కలుగుతుందని విశాఖ శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి అన్నారు. అప్పన్న సోదరి, 14 గ్రామాల ప్రజల పొలిమేర దేవత శ్రీ సత్తెమ్మతల్లి అమ్మవారిని కీర్తిస్తూ రూపకల్పన చేసిన ఆధ్యాత్మిక నవరత్న గేయాల సీడీని స్వరూపానంద్రేంద్ర మంగళవారం పీఠం ప్రాంగణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వరూపానందేంద్ర మాట్లాడుతూ గ్రామాల్లో ప్రజలను రక్షించేందుకు పొలిమేర దేవతలు, ఇతర అమ్మవార్లు వెలిసి యున్నాయన్నారు. నిరంతరం ప్రజలను రక్షిస్తూ వారికి అండగా అమ్మవార్లు నిలిచియున్నాయని, అందువలనే మన పూర్వీకులు నుంచీ పరసలు, జాతరలు నిర్వహిస్తూ అమ్మవారి పూజలు చేస్తూ వస్తున్నారన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో అనేక గ్రామ దేవతల ఆలయాలు ధూపదీప నైవేద్యానికి నోచుకోవడం లేదన్నారు. కొన్ని దేవాలయాల్లో పురాతన కాలం నాటి విగ్రహాలు అచేతనంగా శిధిలావస్థలో పడివున్నాయన్నారు. వేల ఆలయాలు జీర్ణోద్ధరణకు గురైనప్పటికీ వాటిని పట్టించుకునే నాధుడు కరువయ్యాడన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రామ దేవతల ఆలయాలను అభివృద్ధి చేసే బాధ్యత దేవాదాయశాఖ తీసుకుంటే అందుకు పీఠాధిపతులుగా తమ వంతు సహకారం అందిస్తామన్నారు. గిరిజన ప్రాంతాల్లో ఇప్పటికే రామాలయాల నిర్మాణాలకు టీటీడీతో కలిసి శ్రీకారం చుట్టామని అన్నారు. హిందూ ధర్మ ప్రచారానికి విశాఖ శారదాపీఠం నిరంతరం కృషిచేస్తుందన్నారు. అమ్మవారి మహిమల్ని కీర్తిస్తూ సీడీని రూపకల్పన చేయించిన సత్తెమ్మతల్లి ఆలయ కమిటీ గౌరవాధ్యక్షుడు గంట్ల శ్రీనుబాబును స్వరూపానందేంద్ర స్వామి అభినందించారు. ఈ

# 104 ఉద్యోగుల పోరాటానికి సిపిఎం పార్టీ మద్దతు



విశాఖపట్నం: చంద్రన్న సంచార చికిత్స (104) ఉద్యోగుల పోరాటానికి సిపిఎం పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నదని, గత 8 రోజులుగా సమ్మె చేస్తున్న 104 ఉద్యోగులు దీక్షా శిబిరాన్ని మంగళవారం ఉదయం సిపిఎం పార్టీ విశాఖ జిల్లా కార్యదర్శి కె.లోకనాథం సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 104 ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణి వ్యవహరిస్తోందన్నారు. జి.ఓ నెం.151 అమలు చేసి కనీస వేతనాలను ఇవ్వాలని డిమాండ్ చేసారు. " పేరు గొప్ప ఊరు దిబ్బ"లాగా చంద్రన్న సంచార చికిత్స అని పేరు పెట్టి అందులో పనిచేసే ఉద్యోగులను రోడ్డు పాల్జేయడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి 104 ఉద్యోగుల న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించాలని లేనిపక్షంలో అన్ని సంఘాలు, పార్టీల మద్దతుతో ఉద్యమాన్ని ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.కోటేశ్వరరావు 104 ఉద్యోగుల యూనియన్ నాయకులు నాగరాజు, సారధి, రాజయ్య, జయరత్నం తదితరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్ట్ మెనేజ్‌మెంట్ యూనిట్‌కు అవుట్ సోర్సింగ్‌లో పోస్టులు భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం

- అక్టోబరు 2, 2019 నాటికి యస్.బి.యం ఏక్టివిటీస్ బలోపేతం
- నూతన మున్సిపల్ సాలిడ్ వేస్ట్ మేనేజిమెంట్ లక్ష్యం 3 పోస్టులు
- ఒక ఎన్విరాన్‌మెంట్ ఎక్స్‌పరెర్ట్, ఒక ఐ.ఇ.సి ఎక్స్‌పెర్ట్, ఒక డేటా ఎంట్రీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు
- ఏప్రిల్ 30 లోగా దరఖాస్తు చేసుకోవాలి

విశాఖపట్నం: స్వచ్ఛ భారత్ మిషన్ క్రింద శాశ్వత ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ యూనిట్‌ను బలోపేతం చేయడానికి మూడు పోస్టులను భర్తీ చేయనున్నట్లు కమిషనర్ హరినరాయణన్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అక్టోబరు 2, 2019 నాటికి స్వచ్ఛ భారత్ మిషన్‌యాక్టివిటీని బలోపేతం చేయడానికి పోస్టుల భర్తీ చేపట్టినట్లు వివరించారు. నూతన మున్సిపల్ సాలిడ్ వేస్ట్ మేనేజిమెంట్ లక్ష్యంగా ఒక ఎన్విరాన్‌మెంటల్ ఎక్స్‌పెర్ట్, ఒక ఐ.ఇ.సిఎక్స్‌పెర్ట్, ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్ధులు ఏప్రిల్ 30 లోగా దరఖాస్తు చేసుకోవాలని, పూర్తి వివరాలకు జివియంసి చీఫ్ మెడికల్ ఆఫీసర్ హెల్త్, మొబైల్ నెంబర్ 9848308823/ 9848308823కి ఫోన్ చేయాలని పేర్కొన్నారు.

అవుట్ సోర్సింగ్‌లో ఒక సంవత్సర కాలానికి టీం లీడర్ (సాలిడ్ వేస్ట్ మేనేజిమెంట్ ఎక్స్‌పెర్ట్) ఒక పోస్టు అర్హతలు సివిల్ ఇంజనీరీ విత్ పోస్ట్ గ్రాడ్యుయేషన్ ఇన్ పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్/ ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్/ ఎన్విరాన్‌మెంటల్ సైన్సెస్ కలిగి ఉండి కనీసం 10 సంవత్సరాల అనిభవం కలిగి ఉండాలి. ఒక ఐ.ఇ.సి ఎక్స్‌పెర్ట్ పోస్ట్ (ఇన్ఫర్‌మేషన్, ఎడ్యూకేషన్ కమ్యూనికేషన్) ఎక్స్‌పెర్ట్ కమ్యూనికేషన్ లో డిగ్రీ / సోషల్ వర్క్/సోషియాలజీ/ ఎన్విరాన్‌మెంట్‌లో మాస్టర్స్ డిగ్రీ కలిగి 5 సంవత్సరాల అనుభవం కలిగి ఉండాలి. డేటా ఎంట్రీ ఆపరేటర్ పోస్ట్ ఒకటి భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్ధులు ఏప్రిల్ 30వ తేదీలోగా పై ఫోన్ నెంబర్‌కు సంప్రదించి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

# ఘనంగా కుంచి మాంబ అమ్మవారి మహోత్సవ వేడుకలు

**అమ్మవారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ గణబాబు.....**



కంచరపాలెం : జివిఎంసి 40 , 41 పరిది మర్రిపాలెం ప్రధాన రహదారి వద్ద కొలువై ఉన్న శ్రీ కుంచి మాంబ అమ్మవారి పండుగ మహోత్సవ వేడుకలు గౌరీ సేవ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈమేరకు వేకువ జామునుండే ఆలయం వద్ద పెద్ద సంఖ్యలో చేరుకున్న భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు . అమ్మవారి మహోత్సవ వేడుకల్లో పాల్గున్న పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గణబాబు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారిని దర్శించుకున్నారు . కార్యక్రమంలో బాగంగా పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు . మే నెల ఒకటవ తేదిన మారువారం పండగ నిర్వహించి అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తామని నిర్వహకులు తెలియజేశారు . కార్యక్రమంలో టీడీపి కార్యనిర్వహక కార్యదర్శి పాలమర శెట్టి శ్రీను , టీడీపి 40వ వార్డు కార్యదర్శి సదరం జ్ఞానేష్ గౌరీ సేవ సంఘం సభ్యులు పాల్గొన్నారు .

# సింహాచలం గురుకుల పాఠశాలలో జూ.కళాశాల తరగతులు జూన్ నుంచి ప్రారంభం

**బి సీ వెల్ఫేర్ స్టేట్ సెక్రటరీ కృష్ణ మోహన్**

సింహాచలం : అడివివరం గురుకుల పాఠశాల సమ్మర్ క్యాంప్ ప్రారంభోత్సవానికి వచ్చిన బి సీ వెల్ఫేర్ స్టేట్ సెక్రెటరీ కృష్ణ మోహన్ గారు విలేకర్లు అడిగిన ప్రశ్నలకు సమాధానంగా 2018 -19 అకాడెమిక్ సంవత్సరం గాను కొత్తగా 65 బి సీ రెసిడెన్షియల్ పాఠశాలలను గవర్నమెంట్ శాంక్షన్ చేసిందని వచ్చే అకాడమిక్ సంవత్సరం లో పాఠశాలలు ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు అన్నారు ప్రస్తుతం పాతవి 45 కొత్తవి 65 అనంతపురంలో 17 -18 సంవత్సరంకి గాను వొకటి శ్రీకాకుళం వొకటి మొత్తం 108 గురుకుల పాఠశాలలు సిద్ధమౌతున్నాయన్నారు దీని వలన ఎక్కువమంది బి సీ విద్యార్థులకు రెసిడెన్షియల్ వసతి సమకూరుతుందని అన్నారు కొత్తగా 16 గురుకుల జూనియర్ కళాశాలలు వస్తున్నాయని వాటి అనుమతులు వచ్చేశాయని అలాగె సింహాచలం గురుకుల పాఠశాలలో 2018 జూన్ నుంచి జూనియర్ కాళాశాల తరగతుల ప్రారంభం అవుతున్నాయని ప్రతీ కళాశాలలో నాలుగు గ్రూపులు




ఏర్పటుచేస్తున్నామని అవి ఎంపీసీ బై పీసీ ఎం ఈసీ సి ఈసీ లను 160 మంది విద్యార్థులకు ప్రవేశం కల్పిస్తామన్నారు ఫస్ట్ బ్యాచ్ 17 -18 సంవత్సరం అనంతపురం లో మొదలు పెట్టగా 82% రిసల్ట్ వచ్చిందని వచ్చే సంవత్సరం 108 గురుకుల పాటశాలలు 108 గురుకుల కళాశాలలు సిద్ధమౌతాయని ప్రస్తుతానికి ప్రైవేట్ భవనాలలో ఏర్పాటుచేసి గ్రాడ్యూల్ గా డెవలప్ చేస్తామన్నారు గవర్నమెంట్ వరల్డ్ బ్యాంకు ద్వారా 600 కోట్లు బీసీ గురుకులపాఠశాలల నిర్మాణా నికి 500 కోట్లు ఉన్న గురుకులపాటశాలల వసతులు అభివృద్ధి చెయ్యటానికి 90 కోట్లు మంజూరు చేశారని అలాగె ప్రతి సంవత్సర బడ్జెట్లో 100 కోట్లు బీసీ గురుకులపాఠశాలలకు కేటాయిం చారన్నారు.

అనంతపురం శ్రీకాకుళం అంపోలు లో గురుకులపాఠశాలలు ప్రారంభానికి సిద్దంగా వున్నాయి అన్నారు.

సింహాచలం గురుకులపాఠశాలలో 14 కోట్ల తో డెవెలెప్ మెంట్ కు టెండర్లు శాంక్షన్ చేశారని త్వరలో పనుల ప్రారంభిస్తారని అన్నారు గడిచిన 3 సంవత్సరాలలో 300 కోట్ల అభివృద్ధి పనులుచేపట్టమని ఫాకల్టీ టీచర్స నుు 6 నెలలో భర్తీ చేస్తామని క్రిందటి నెలలో టెండర్లు శాంక్షన్ చేసి వక రికి అప్పచెప్పడం జరిగింది అని పనులు త్వరలో మొదలు పెడతారు అన్నారు .

# ప్రజారోగ్యానికి ఎమ్‌పిఎమ్‌ట్రస్ట్ ప్రాధాన్యత

**ఉచిత వైద్య శిబిరంలో ట్రస్టు చైర్మన్ డాక్టర్ మూర్తి**



విశాఖపట్నం: ఆరోగ్యవంతమైన సమాజానికి ఎమ్‌పిఎమ్ ట్రస్టు కృషి చేస్తుందని రాష్ట్ర శాసన మండలి సభ్యుడు మరియు ట్రస్టు చైర్మన్ డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి పేర్కొన్నారు. ఎమ్.పి.ఎమ్. ట్రస్టు ఇటీవల ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్టుతో కలసి నగరపాలక సంస్థ పరిదిలో ఉచిత వైద్య శిభిరాలను నిర్వహిస్తోందని వీటికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందన్నారు. ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం శివాజీ పార్కు సమీపంలోని 16వ వార్డు సవేర పంక్షన్ హల్‌లో ఉచిత వైద్య శిబిరాన్ని డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తి ప్రారంభించారు. ఉచిత వైద్య శిబిరాల ద్వారా ఇప్పటి వరుకు పెద్ద సంఖ్యలో కంటి అపరేషన్‌లు, నోటి ఆరోగ్య పరీక్షలు, దంతచికిత్సలు నిర్వహించామన్నారు.వైద్య శిభిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందని, సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందన్నారు. గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, పెద్ద ఎత్తున సిబ్బంది వైద్య శిబిరాలలో పాల్గొన్నారు.ఈ శిబిరంలో మూత్రపిండాల సమస్యలు, స్త్రీలసమస్యలు, క్షయ, మోకాళ్ళలో ఆరుగుదల, గుండె జబ్బులకు, పరీక్షలు జరిపారు.ఈ ఉచిత వైద్య శిభిరం ద్వారా స్థానికలలో ఆధికశాతం మంది కంటి సమస్యలు, వినికిడి సమస్యలతో బాధ పడుతున్నాట్లు వైద్యలు గుర్తించారు.

# ఘనంగా జైన్ ఆచార్య మహాశ్రవణ్ జన్మోత్సవం




విశాఖపట్నం : 9వ రోజు జైన్ ఆచార్య మహాశ్రవణ్ జన్మోత్సవం భాగముగా భక్తులు అంగ రంగ వైభోగముగా ఉత్సవాలను నిర్వహించినారు . కె. హరిబాబు అళ్వార్ దాస్ గ్రౌండ్స్ నందు మహా శ్రవణ్ జన్మోత్సవములో ఫల్గుణి జైన్ ఆచార్య మహా శ్రవణ్ అహింస యాత్ర ప్రాముఖ్యతను కొనియాడినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ యాత్ర చేయడం ద్వారా దేశములోని ఎంతో మంది యువత మంచి మార్గములో చెడు వ్యసనాలకు లోను కాకుండా ఉంచుటకు ఉపయోగ పడుతుంది అని తెలిపినారు. ఉదయం ప్రవచన సమయములో విష్ణు కుమార్ రాజు ఆళ్వార్ దాస్ గ్రౌండ్స్ వచ్చి జైన్‌ఆచార్య శ్రీ మహాశ్రవణ్ దర్శనం చేచికొన్నారు . విశాఖపట్నం కమిటీ తరుపున కమిట ప్రెసిడెంట్ శ్రీ త్రిలోక్ చాంద్ హిరావత్ గారు కే .హరిబాబుగారు. శ్రీ పి.విష్ణు కుమార్ రాజుని శాలువాతో సత్కరించినారు . 24 న ఆచార్య శ్రీ మహాస్రవన్ 57వ జన్మోత్సవ వేడుకలు సందర్భముగా పెద్ద యెత్తున కమిటీ వారు ఏర్పాట్లు కావించారు . ఇతర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో ప్రతేక్య ట్రైన్‌లో భక్తులు వచ్చారు. వీరి కొరకు ప్రతేక్య ఏర్పాట్లు చేయబడినవి.

# విజయభాను

## సంపాదకీయం

### తెరవెనుక మంతనాలు

ప్రధాని మోదీ, చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్ సమావేశం ఖరారు కావాలని నిర్ణయించుకోవడం అంతర్జాతీయ రాజకీయాల్లో కీలకమైన మార్పు. మోదీ చైనా వెళ్ళి ఈ నెల 27 నుంచి రెండు రోజులపాటు జిన్‌పింగ్‌తో చర్చలు జరుపనున్నారు. ఇరువురు నాయకుల భేటీ కోసం కొన్ని వారాలుగా దౌత్యవేత్తల మధ్య తెరవెనుక మంతనాలు సాగుతూనే ఉన్నాయి. విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్ చైనా పర్యటన సందర్భంగా ఈ సమావేశం ఖరారైంది. కొద్దికాలంగా అంతంత మాత్రంగా ఉంటున్న భారత నేపాల్ సంబంధాలు ఇటీవల మళ్ళా చిగురించాయి. నేపాల్ ప్రధాని కేపీఎస్ ఓలి భారత్ పర్యటించి, సంబంధాలను మెరుగు పరుచు కోవడం వెనుక చైనా ప్రోద్బలం ఉందని దౌత్యవేత్తలు అంటున్నారు. మోదీ పర్యటన నేపథ్యంలో బౌద్ధమత గురువు దలైలామా టిబెట్ చైనాలో భాగంగా ఉంటే అభ్యంతరం లేదని వ్యాఖ్యానించారు. టిబెటన్ల కార్యకలాపాలను భారత్ ఇటీవల కట్టడిచేసింది. కొంతకాలంగా రెండు దేశాలు సుహృద్భావ సంకేతాలు ఇచ్చుకుంటున్నాయి. డొక్లామ్ గొడవ తర్వాత ప్రధాని మోదీ, చైనా అధినేత జిన్‌పింగ్ మధ్య ఏర్పాటైన తొలి సమావేశం ఇది. జూన్ నెలలో చైనా ప్రాబల్యం గల షాంఘై సహకార సంస్థ శిఖరాగ్ర సమావేశం జరుగుతుంది. ప్రధాని మోదీ ఈ సమావేశం సందర్భంగా మళ్ళా జిన్‌పింగ్‌తో చర్చలు జరుపుతారు. చైనాకు భారత్‌తో సఖ్యంగా ఉండవలసిన అవసరం ఏర్పడ్డది. ఇటీవలికాలంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రపంచీకరణ విధానాలకు వ్యతిరేకంగా రక్షిత విధానాలను అనుసరిస్తూ, చైనా పై వాణిజ్య ఆంక్షలు విధించారు. దీంతో చైనా కూడా అమెరికా ఆంక్షలు విధించింది. అమెరికాతో సంబంధాలు ఎట్లాగూ వైషమ్యపూరితంగానే ఉంటాయి. ఈ నేపథ్యంలో భారత్‌తో సాన్నిహిత్యం పెంచుకోవడం మంచిదనే నిర్ణయానికి చైనా వచ్చింది. దీంతో ప్రధాని మోదీ చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్‌తో సమావేశానికి రంగం సిద్ధమైంది. ప్రచ్ఛన్నయుద్ధం ముగిసిన తర్వాత భారత్ అమెరికావైపు మొగ్గింది. సోవియెట్ యూనియన్ బలహీనపడటం, పక్కనున్న బలమైన చైనాతో విరోధం భారత్‌ను అనివార్యంగా అమెరికాకు చేరువ చేశాయి. దేశంలోని రాజకీయ మార్పులు కూడా ఇందుకు దోహదపడ్డాయి. అయితే వాణిజ్య రంగంలో ట్రంప్ విధానాలు భారత్‌కు కూడా ఇబ్బందికరంగా మారాయి. దక్షిణాసియాలో, ఇండో పసిఫిక్ ప్రాంతమంతా చైనాను కట్టడిచేయడానికి భారత్‌ను పావుగా వాడుకోవాలని అమెరికా భావిస్తున్నది. దక్షిణ చైనా సముద్రంలో తలదూర్చి చైనాతో కయ్యానికి దిగవలసిన అవసరం భారత్‌కు లేదు. మరోవైపు చైనా భారత్ చుట్టూరా దేశాలను ప్రభావితం చేస్తున్నది. చైనాకు ఉన్న ఆర్థిక వనరుల మూలంగా ఈ దేశాలు అటువైపు మొగ్గుతున్నాయి. నేపాల్, బంగ్లాదేశ్‌లలో చైనా ప్రభావం పెరిగింది. శ్రీలంకలో భారత్ ప్రభా వం తగ్గి చైనా ప్రాబల్యం పెరుగుతున్నది. మాల్దీవులు పూర్తిగా చేజారిపోయింది. భారత్‌కు పశ్చి మ సరిహద్దులో పాకిస్థాన్‌తో తగాదాలు ఇప్ప ట్లో తెగే అవకాశాలు లేవు. ఈ వైపున చైనాతో కూడా సరిహద్దు తగాదా రగులుతూ ఉండటం మంచిది కాదు. ఈ కారణాలరీత్యా చైనా స్నేహ హస్తం చాపగానే భారత్ అందుకున్నది. మోదీ- జిన్‌పింగ్ భేటీ సాధారణమైంది కాదని, దీర్ఘకాలికంగా వ్యూహాత్మకమైనదని దౌత్యవేత్తలు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ భేటీ అంతర్జాతీయరంగంలో బలాబలాలను మార్చివేస్తుందని అంటున్నారు. రెండు దేశాలు కలిసి ఆసియా శతాబ్దాన్ని ఆవిష్కరిస్తాయనే ఆశాభావం కూడా వ్యక్తమవుతున్నది. 1980 దశకం చివరలో రెండు దేశాల సరిహద్దులో సైనిక ఉద్రిక్తత తలెత్తిన తర్వాత రాజీవ్‌గాంధీ చైనా పర్యటన జరిగింది. ఈ పర్యటన సత్సంబంధాలకు బాటవేసింది. డొక్లాం ఉద్రిక్తత తర్వాత మోదీ చైనాకు వెళ్లడాన్ని ఆనాటి రాజీవ్ పర్యటనతో పోలుస్తున్నారు. ప్రధాని నెహ్రూ హయాంలో అమెరికాతో మైత్రి ఉండేది. కానీ భౌగోళిక రాజకీయాల కోణంలో సోవియెట్ యూనియన్‌ను పణంగా పెట్టి అమెరికాతో దోస్తీ పెద్దగా ప్రయోజనకరం కాదని ప్రధాని ఇందిరాగాంధీ పాలన నాటికి స్పష్టమైంది. చైనా-అమెరికా ఒక వైపున నిలిచిన కాలమది. నాడు ప్రధాని ఇందిరా గాంధీ తీసుకున్న వ్యూహాత్మక నిర్ణయం విజయవంతమై, అంతర్జాతీయ రాజకీయాలను ప్రభావితం చేసింది. ఇటీవల అంతర్జాతీయరంగంలో బలాబలాలు వేగంగా మారిపోతున్నాయి. అమెరికా ఊహించినదాని కన్నా వేగంగా బలహీనపడుతున్నది. అమెరికా-యూరప్ సంబంధాలే ఒకప్పటంత బలంగా లేవు. మరోవైపు చైనా అతివేగంగా అభివృద్ధి చెందుతున్నది. దీంతో అంతర్జాతీయ సంబంధాలలో కొత్త కలయికలు చోటుచేసుకుంటున్నాయి. చైనాను కట్టడి చేయడానికి ఆస్ట్రేలియా, జపాన్, భారత్‌తో కలిసి అమెరికా నాలుగుదేశాల కూటమిని ఏర్పాటు చేసింది.

## నేటి నుండి సత్యదేవుని కళ్యాణ మహోత్సవాలు




అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవెంకట సత్యనారాయణ స్వామివారి కళ్యాణ మహోత్సవాలు నేటి నుండి 5 రోజులు సత్యదేవుని వేడుకలు 7 రోజులు జరుగుతుండగా మొదటి 5 రోజులు గ్రామోత్సవాలు జరుగుతాయి.

శ్రీ స్వామివారి దివ్య కళ్యాణమహోత్సవ కార్యక్రమములు

25 వ తేదీ వైశాఖ శుద్ధ దశమి బుధవారం శ్రీ స్వామివారిని,అమ్మవారిని పెండ్లి కుమారుని, పెండ్లి కుమార్తెను చేయుట,ఎదుర్కోలు ఉత్సవము జరుగును. కొండదిగువన శ్రీ సీతారాములను వెండి ఆంజనేయ వాహనముపై ఊరేగింపు ఉత్సవము జరుగును.

26 వ తేదీ వైశాఖ శుద్ధ ఏకాదశి గురువారం శ్రీ స్వామివారి దివ్య కళ్యాణ మహోత్సవం కొండపైన వార్షిక కళ్యాణ వేదికపై రాత్రి గం:9-00లకు స్వామి అమ్మవార్ల దివ్య కళ్యాణ మహోత్సవం.సాయంత్రం రా:6-30 ని.లకు కొండ దిగువన శ్రీ స్వామివారిని వెండి గరుడ వాహనముపైన,అమ్మవారిని వెండి గజ వాహనముపైన మరియు సీతారాములవారిని వెండి పల్లకీ నందు ఊరేగింపు ఉత్సవము జరుగును.

27వ తేదీ వైశాఖ శుద్ధ ద్వాదశి శుక్రవారం రావణ వాహనసేవ.కొండపైన రాత్రి 7-00గం.లకు అరుంధతీ నక్షత్ర దర్శనము.రాత్రి 9-00 గం.లకు కొండ దిగువన రావణవాహనముపై శ్రీ స్వామివారు,అమ్మవార్ల ఊరేగింపు ఉత్సవము జరుగును.

28వ తేదీ వైశాఖ శుద్ధ త్రయోదశి శనివారము మద్యాహ్నం 3-00గం.లకు కొండపై అణివెటి మండపంలో సభాపతులు శ్రీ సీతారాములవారి సమక్షంలో శ్రీ స్వామి, అమ్మవార్లకు సరస్వతీ దేవి పూజ,పండిత సదస్యము ,సత్కారము జరుగును. రాత్రి 9-00 గం.లకు కొండ దిగువన పొన్న వాహనముపై శ్రీ స్వామివారు,అమ్మవార్ల ఊరేగింపు ఉత్సవము జరుగును.

29వ తేదీ వైశాఖ శుద్ధ చతుర్దశి ఆదివారము వనవిహారము, వెండి రథోత్సవ సేవ.సా:4-00గం.లకు కొండ దిగువన దేవస్థానం నర్సరీ గార్డెన్ నందు శ్రీ స్వామివారి, అమ్మవార్ల వన విహారోత్సవము రా:9-00 గం.లకు శ్రీ స్వామివారి, అమ్మవార్లను వెండి రథముపై కొండ దిగువున ఊరేగింపు ఉత్సవము జరుగును.

30వ తేదీ వైశాఖ పూర్ణిమ సోమవారం ఉ:8-00 గం.లకు పంపా సరోవరము నందు శ్రీ స్వామివారి, అమ్మవార్లకు చక్రస్నానం,ఉ:9-00 గం.లకు చతుర్వేదపారాయణ, సా:4-00గం.లకు నీలలోహిత గౌరీపూజ, నాకబలి, దండి యాడింపు,ధ్వజావరోహణం కంకణ విమోచన జరుగును.

1వ తేది వైశాఖ బహుళ పాడ్యమి జయవారం శ్రీ పుష్పయోగ మహోత్సవము ఉ:9-00 గం.లకు చదుర్వేద పారాయణ రా:7-00 గం.లకు శ్రీ స్వామివారికి, శ్రీ అమ్మవార్లకు శ్రీ పుష్పయోగ మహోత్సవముతో కళ్యాణ మహోత్సవాలు ముగుస్తాయి. అలాగే ఈ కళ్యాణ మహోత్సవంలో జరిగే 5 రోజులు గ్రామోత్సవంలో భాగంగా వివిధ కార్యక్రమాలు జరుగును. కావున భక్తులు, గ్రామస్థులు అందరూ శ్రీ సత్యదేవుని కళ్యాణమును తిలకించవలెనని ఈవోఎమ్. జితేంద్ర కోరారు.

## ఘనంగా దేవర ఉత్సవం

విజయనగరం: ఉత్తరాంధ్ర కల్పవల్లి శ్రీశ్రీశ్రీపైడితల్లమ్మవారి దేవర ఉత్సవం ఘనంగా ముగిసింది. సోమవారం సాయత్రం 4 గంటలకు స్థానిక వనంగుడి వద్ద నుంచి మేళతాళాలతో..మంగళ వాయిద్యాలతో బయలుదేరిన అమ్మవారి యాత్ర మంగళవారం సాయంత్రం వరకు కొనసాగింది. రాత్రి హుకుంపేట కోటసత్తమ్మతల్లి దేవాలయం దగ్గర కుఉంచెం సమయం ఆగి, తదుపరి హుకుంపేట లోని దేవాలయంలో కొలువైంది.ఆరునెలలకు ఒకసారి పుట్టింటి నుంచి చదురుగుడికి తీసుకువచ్చి సిరిమాను తదుపరి వచ్చిన ఉయ్యాలకంబాల వరకు ఉంచిమరలా పుట్టింటికి పంపించటం ఆపవాయితీ...అయితే ఈ సారి ఆ ముహూరర్తం కాస్త ముందుగా జరిగింది. అమ్మవారిని బుట్టలో ఉంచి, జంగిడితో ఊరేగించి ఈ కార్యక్రమం నిర్వహిస్తారు. దారంగా చీరలను పరుస్తారు. ఈకార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వాహక అధికారి భానూజీరావు, ఆలయపూజారి అప్పలనాయుడు తదితర వేదపండితులు , భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతిభ కనబర్చిన పోలీసు అధికారులకు నగదు రివార్డులు

విజయనగరం: ఇటీవల నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌తో ఎక్కువ సంఖ్యలో కేసులను కోర్టులలో పెట్టి, ఇరు వర్గాలను హాజరుపర్చి, కేసులను అధికంగా మూసివేయుటకు విజయవంతంగా కృషి చేసిన బొబ్బిలి పట్టణ సిఐ మోహనరావు, బొబ్బిలి రూరల్ సిఐ బి.ఎం.డి. ప్రసాద్, కొత్తవలస సిఐ ఆర్. శ్రీనివాసరావు, ఎస్. కోట ఎస్ఐ అమ్మినాయుడు, బొండపల్లి ఎస్ఐ సుదర్శన రావు, విజయనగరం ట్రాఫిక్ ఎస్ఐ సాగర్‌బాబు, రామభద్రపురం ఎస్ఐ డి.డి. నాయుడు, జామి ఎస్ఐ లక్ష్మణ రావు, సీతానగరం ఎస్ఐ సాయికృష్ణలను జిల్లా ఎస్పీ జి. పాలరాజు అభినందించి, వారికి నగదు రివార్డులను అందజేసారు. ఈ నేర సమీక్షా సమావేశంలో ఒఎస్‌డి విక్రాంత్ పాటిల్, అదనపు ఎస్పీ అట్టాడ వెంకట రమణ, పార్వతీపురం ఎఎస్పీ దీపికా ఎం. పాటిల్, బొబ్బిలి డిఎస్పీ పి. సౌమ్యలత, విజయనగరం డిఎస్పీ ఎ.వి. రమణ, ఎస్సీ, ఎస్టీ సెల్ డిఎస్పీలు టి.త్రినాధ్, గురుమూర్తి, సి.సి.ఎస్ డిఎస్పీ ఎ.ఎస్. చక్రవర్తి, డిటిసి డిఎస్పీసి.హెచ్.వి. ప్రసాద్, మహిళా పిఎస్ డిఎస్పీ కుమార స్వామి, విజయనగరం ట్రాఫిక్ డిఎస్పీ ఎల్. రాజేశ్వరరావు,ఎఆర్ డిఎస్పీ ఎ.హనుమంతు, స్పెషల్ బ్రాంచ్ సిఐలు వై.వి. శేషు, జి.రామకృష్ణ, విజయనగరం 1వ పట్టణ సిఐ వి.చంద్రశేఖర్, విజయనగరం 2వ పట్టణ సిఐ బి.వి.జె. రాజు, ఎస్ కోట సిఐ వై.రవి, డిసిఆర్బీ సిఐ రఘుశ్రీనివాస్, చీపురుపల్లి సిఐ శ్యామల రావు, భోగాపురం సిఐ రఘువీర్ విష్ణు, విజయనగరం రూరల్ సిఐ డి. లక్ష్మణరావు, సిసిఎస్ సిఐ ఎం.కృష్ణమూర్తి, సాలూరు సిఐ ఇషాక్ మహ్మద్, బొబ్బిలి పట్టణ సిఐ మోహనరావు, బొబ్బిలి రూరల్ సిఐ బి.ఎం.డి. ప్రసాద్, న్యాయ సలహాదారు జానకీ రామారావు, వివిధ పోలీసు స్టేషనులకు చెందిన ఎస్ఐలు, ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కవి సమయం

### స్నేహం అంటే...

కుల మతాలకు అతీతమై
మనస్సులలో మమేకమై
మాధుర్య సుగంధాలను
విరాజిల్లే పరిమళపుష్పం ..'స్నేహం'

తన పర బేధాలను,
పెద్దా చిన్న తారతమ్యాలను
దరిచేరనివ్వని...
మానవుని మానస పుత్రిక ...'స్నేహం'

దాపరికాలకు తావులేని
స్వచ్ఛతకు మారుపేరై
నా అన్న వారు లేని సమయాన
నే నున్నానన్న బరోసా ...'స్నేహం'

ఆది అంతంలేని
అపురూప జ్ఞాపకం
ఆచంద్రార్కం మానవుని మనస్సులో
చిగురించే అనుభూతి ...'స్నేహం'

కాలం కొలవలేని
ఎన్నో వసంతాలను చూసి
భవిష్యత్తులో మరెన్నో వసంతాలను
వీక్షించే వెన్నల మాధుర్యం ...'స్నేహం'

హద్దులు ఎల్లలు ఎరుగనిది
విశ్వశాంతికై జనియించిన ఏకైక మూలకం ...'స్నేహం'

కవిత రచన
ఆర్.శంకర్
సెల్ నెం: 9849213779

## పంచాంగం

మాసం : ఛైత్ర ; తిధి : దశమి ఉ.11.30; మఖ మ.3.51; రా.వ.11.29ల 1.01.

బుధవారం 25-04-2018

a **మేషం** : విలాస వస్తువులు అమర్చుకోవాలనే స్త్రీల కోరికలు నెరవేరుతాయి. ఆరోగ్యరీత్యా తగు జాగ్రత్తలు అవసరం. అనవర ప్రయాణాలు, ఖర్చులు అధికం. కోప తాపాలు అధికంగా వుంటాయి. స్త్రీలు తొందరపాటుతనం వల్ల ప్రియతము లను దూరం చేసు కుంటారు. యాదృచ్ఛికంగా ఒక పుణ్యక్షేత్రం సందర్శిస్తారు.

b **వృషభం** : వృత్తి వ్యాపారాల యందు మంచి ధనలాభం, నూతన వ్యక్తులతో పరి చయాలు, దూర ప్రాంతాల నుంచి మంచి వార్తలు వింటారు. మీ ఉత్సాహాన్ని అదుపులో ఉంచుకోవటం శ్రేయస్కరం. వృత్తిపరమైన ఆటంకాలు క్రమంగా తొలగిపోగలవు. దంపతుల మధ్య సఖ్యతాలోపం, కలహాలు చోటు చేసుకుంటాయి.

c **మిథునం** : శారీరక అలసట, అనవసరపు ప్రయాణాలు, ప్రయాణాల వలన అలసట, చిరాకు కలుగును. మిత్రులతో ఇష్టాగోష్టి చేస్తారు. తలపెట్టిన పనులు వేగవంత మవుతాయి. ప్రైవేటు, పత్రికా సంస్థల్లో వారికి మార్పులు వాయిదాపడతాయి. విదేశీ యత్నాలు వాయిదాపడతాయి. ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. భాగస్వామికుల మాటతీరు, కదలికలను ఎంతైనా మంచిది. బ్యాంక్ వ్యవహారాలలో మెళకవ వహించండి.

d **కర్కాటకం** : ఆరోగ్య విషయమై తగు జాగ్రత్త అవసరం. నరముల బలహీనత, మనోధైర్యం వలన అనుకున్న పనులు పూర్తి చేస్తారు. శారీరక శ్రమ, అకాల భోజనం వల్ల ఆరోగ్యం మందగిస్తుంది. ప్రియమైన వ్యక్తులను కలుసుకుంటారు. ఉద్యోగస్తులకు పెండింగ్ పనులపై దృష్టి సారిస్తారు. ఆలయాలను సందర్శిస్తారు. స్టాక్ మార్కెట్ రంగాల వారి అంచనా నిరుత్సాహపరుస్తాయి. ఏ విషయంలోను హామీ ఇవ్వకుండా లౌక్యంగా దాటవేయండి.

e **సింహం** : ప్రయాణ లాభం, ఆదాయానికి మించి ఖర్చులు చేస్తారు. శుభకార్యాలపై దృష్టి పెడతారు. మీ ఆలోచనలు ఫలిస్తాయి. రుణాలు చేస్తారు. పెండింగ్ వ్యవహారాలు పూర్తి చేస్తారు.

f **కన్య** : కార్యలాభం, గృహ లాభం, శుభకార్యలాభం, మిత్రుల సహాయ సహకారాలు లభించును. విందు, వినోదాలు, దూర ప్రయాణాలు చేస్తారు. ఆలయ సందర్శ నాలలో ఇబ్బందులను ఎదుర్కొంటారు. కోర్టు వాదోపవాదాల్లో ప్లీడర్లు విజయం సాధి స్తారు. మీ శ్రీమతి సహాయం లేనిదే మీ సమస్యలు పరిష్కారం కావని గ్రహించండి. ఒత్తిడి ఎదుర్కొనవలసివస్తుంది.

g **తుల** : చక్కని వ్యాపారాలు జరుగును. నూతన వస్తు, వస్త్ర లాభం, వాహన సౌఖ్యం కలుగును. చేయు వృత్తి వ్యాపారాలయందు అనుకూలత, దైవదర్శనం కలుగును. పత్రికా, ప్రైవేటు రంగాల వారికి ఆర్థిక ప్రగతితో కూడిన అవకాశాలు లభిస్తాయి. రావాణా రంగాలలోని వారికి చికాకులుతప్పవు. బంధువుల రాకతో గృహంలో సందడి కాన వస్తుంది. పెట్టుబడుల విషయంలో పునరాలోచన చాలా అవసరం.

h **వృశ్చికం** : ఆర్థిక లావాదేవీలు సంతృప్తిగా ఉండును. పాత రుణాలు వసూలు, శు భపరిణామాలు చోటుచేసుకుంటాయి. వ్యాపారాల్లో నిలదొక్కుకోవటానికి మరింతగా శ్రమించవలసి ఉంటుంది. ప్రభుత్వ కార్యక్రమాలలోని పనులు అనుకూలిస్తాయి. స్త్రీలకు షాపింగ్, వ్యవహారాలలో మెళకువ అవసరం. ఉద్యోగస్తులకు అదనపు బాధ్యతలను స్వీకరిస్తారు.

i **ధనుస్సు** : కొత్త వారితో పరిచయాలు పెరుగుతాయి. రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అనుకూలం. బంధుమిత్రులతో విందు వినోదాల్లో పాల్గొంటారు. విద్యార్థులకు మిత్రబృందాల వల్ల సమస్యలు తలెత్తే ఆస్కారం ఉంది మెళకువ వహించండి.

## న్యాయవ్యవస్థనే మింగేస్తున్న చంద్రబాబు



విశాఖపట్నం: ఇసుక, మట్టి, నీరు వంటి సహజవనరులు, దేవాదాయశాఖ భూములు, రాజధాని భూములు, పుణ్యక్షేత్రాలను దోచే యడంతో పాటు న్యాయవ్యవస్థనే మింగేస్తున్న చంద్రబాబుపై సీబీఐ విచారణ చేపట్టాలని వైసీపీ ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు మేరుగ నాగార్జున తెలిపారు.

మంగళవారం వైసీపీ ప్రధాన కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పరిపాలనను రాజ్యాంగబద్ధంగా చేయాల్సిన ప్రభుత్వాలే అన్యాయంగా వ్యవహరిస్తుంటే సామాన్య మానవుడికి న్యాయం దొరుకుతుంతా అని ప్రశ్నించారు. దళితులుగా ఎవరైనా పుట్టాలనుకుంటారా అని ఆనాడే చంద్రబాబు దళితుల్ని విమర్శించారన్నారు. జనాభా ప్రాతిపదికన ఎస్సీ, ఎస్టీలకు ఎంత నిధులు కేటాయించారో, ఎంత విడుదల చేశారో తెలపాలని డిమాండ్ చేశారు.

హక్కులు సాధించుకునేందుకు ఎస్సీలంతా ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ విలేకర్ల సమావేశంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బోని శివరామకృష్ణ, కటికల కల్పన, అల్లంపల్లి రాజాబాబు, రొయ్యి వెంకటరమణ, రవిరెడ్డి, జాన్‌వెస్లీ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీసులకు కాలుష్య రక్షణ సామగ్రి

### ఏఎస్పీ అరిఫ్ హఫీజ్



నర్సీపట్నం : నర్సీపట్నం ట్రాఫిక్ పోలీసులకు కాలుష్యం నుంచి రక్షణనిచ్చే పరికరాలను అందిస్తున్నట్లు ఏఎస్పీ అరిఫ్ హఫీజ్ తెలియజేశారు. మంగళవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులకు మాస్కులను అందజేశారు. త్వరలోనే చలువ కళ్లద్దాలు ఎండ వేడిమి నుండి రక్షణనిచ్చే హెల్మెట్లు అందిస్తామని చెప్పారు. ఉదయం నుండి రాత్రి వరకు ప్రధాన కూడళ్ల వద్ద వచ్చిపోయే వాహనాల నియంత్రణలో విధులు నిర్వర్తించే పోలీసులకు పర్యావరణం నుండి రక్షణ పొందే నిమిత్తం వీటిని సరఫరా చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా వీటిని అందజేశారు. దుమ్ము ధూళి వాహనాల పొగ నుండి ఎండ వేడిమి నుండి రక్షణ ఇస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం రూరల్ సీఐ రేవతమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఎంపీపీగా సన్యాసిదేముడు



నాతవరం : నాతవరం ఎంపిపి శింగంపల్లి సన్యాసిదేముడు ఉత్తమ ఎంపిపిగా ఎంపికయ్యారు. పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రకటించిన అవార్డుల్లో నాతవరం ఎంపిపి ఉత్తమ ఎంపిపిగా ఎంపికయ్యారు. రాష్ట్రంలో 13 మంది ఎంపిపిలను ఎంపిక చేయగా మన విశాఖ జిల్లా నుండి నాతవరం ఎంపిపి ఒక్కరిని ఉత్తమ ఎంపిపిగా ఎంపిక కావడం విశేషం. ఈ నెల 24న అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా అవార్డు స్వీకరిస్తారన్నారు. ఎంపిపికి పలువురు అధికార్లు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## పెళ్లి కానుక కోసం మీసేవలో దరఖాస్తు చేసుకోండి

రోలుగుంట : మండలంలోని అర్హులైన లబ్ధిదారులు ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన చంద్రన్న పెళ్లి కానుకకు దరఖాస్తు చేసుకోవాలని వెలుగు ఏపిఎం లక్ష్మి తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు ముందుగా స్థానిక మీ సేవ కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకొని తమ కార్యాలయంలో సంప్రదించాలని కోరారు. దరఖాస్తుదారులు పుట్టిన తేదీ ధృవీకరణ పత్రం, మీ సేవ నుంచి తీసుకున్న కుల ధృవీకరణ పత్రం, వధువు లేదా వరుడు దివ్యాంగులు అయితే తప్పనిసరిగా దివ్యాంగుల సర్టిఫికెట్, రేషన్ కార్డు, ప్రజాసాధికార సర్వేలో తప్పక నమోదు అయి ఉండాలన్నారు. వివాహ తేదీ నాటికి వధువుకి 18 ఏళ్లు దాటి వరుడికి 21 ఏళు దాటి ఉండాలన్నారు. బ్యాంకు ఖాతా ఆధార్‌కు అనుసంధానంఅవ్వాలని, ఆధార్ కార్డుకు మొబైల్ నంబరు కూడా అనుసంధానం అయి ఉండాలన్నారు. మొట్టమొదటి సారి వివాహం చేసుకోబోయే వధూవరులు మాత్రమే ఈ పథకానికి అర్హులని తెలిపారు. వివాహ తేదీ తప్పనిసరిగా ప్రస్తుత తేదీకి 15 రోజుల తర్వాత ఉండాలాన్నరు. అర్హులైన లబ్ధిదారులు త్వరితగతిన రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఏపిఎం కోరారు.

రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
విజయభాను క్లాసిఫైడ్స్
Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

# చంద్రన్న బీమా పంపిణీ



చంద్రన్న బీమా నగదును అందజేస్తున్న దృశ్యం

నర్సీపట్నం : నీలంపేట గ్రామానికి చెందిన శింగంపల్లి గౌరి నాయుడు(36) ఇటీవల మృతి చెందటంతో అతని పేరు చంద్రన్న బీమాలో నమోదు కావడం వలన గౌరినాయుడు భార్య లక్ష్మికి మంగళవారం చంద్రన్న బీమా నగదును గ్రామ టీడీపీ అధ్యక్షులు బోళెం వెంకునాయుడు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తక్షణ సహాయం కింద రూ.5వేలు అందించామన్నారు. మిగిలిన రూ.1.95లక్షలు బ్యాంకు అకౌంట్‌లో వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బోళెం రాజేశ్వరి, బీమా మిత్ర మమత పాల్గొన్నారు.

## వడదెబ్బకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలి

యలమంచిలి రూరల్ : వడదెబ్బకు గురికాకుండా ప్రతీ ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని రేగుపాలెం వైద్యాధికారి ఎస్.గోపి తెలిపారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ ఎండలో తిరిగే వారు వడదెబ్బ తగలకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు. తాగునీరు, మజ్జిగ, కొబ్బరినీళ్లు వంటివి అధిక మోతాదులో తీసుకోవాలని సూచించారు.



పరవాడ జెడ్పీటీసీ పైల జగన్నాధ రావుకు జిల్లా ఉత్తమస్థాయి జెడ్పీటీసీగా అవార్డు లభించింది. ఈ అవార్డు లభించిన సందర్భంగా మండలములో గల టీడీపీ నాయకులు జెడ్పీటీసీ పైలాను కలిసి శుభాకాంక్షలు తెలియపరిచారు.

## జూన్ 1 నుంచి ఇగ్నో వర్సిటీ పరీక్షలు

విశాఖపట్నం: ఇందిరాగాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో)-2018 పరీక్షలు జూన్ 1వతేదీ నుండి ప్రారంభమౌతాయని ప్రాంతీయ సంచాలకులు డాక్టర్ ఎస్.రాజారావు ఒక ప్రకటనలో తెలిపారు. వర్శిటీ పరిధిలో వున్న విశాఖపట్నం (బుల్లయ్య కాలేజీ), విజయనగరం, కాకినాడ, రాజమహేంద్రవరం (ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల), రాజాం, అమలాపురంలో ఆయా కేంద్రాల్లో పరీక్షలు జరుగుతాయని అన్నారు. జూన్‌లో పరీక్షలు రాయగోరే అర్హులైన విద్యార్థులు ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఈనెల 30వతేదీలోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. మరిన్ని వివరాలకు నగరంలోని ఎంవీపీ కాలనీ ఉషోదయ జంక్షన్‌లో వున్న ఇగ్నో ప్రాంతీయ కేంద్రాన్ని సంప్రదించాలని లేదా ఫోన్ నెంబర్ 2511200/300/400 నంబర్లుకు సంప్రదించవచ్చునని తెలిపారు.

## విశాఖ ఆణిముత్యం డివి.సుబ్బారావు

విశాఖపట్నం: విశాఖ గర్వించదగ్గ ఆణిముత్యం డి.వి.సుబ్బారావు అని పార్లమెంట్ సభ్యుడు ఎంపీ హరిబాబు అన్నారు. ఏవీఎన్ కళాశాల ఎదురుగా వున్న ప్రేమసమాజంలో మంగళవారం శ్రీ గాయత్రి వెల్ఫేర్ కల్చరల్ యూత్ అకాడమీ ఆధ్వర్యంలో డి.వి.సుబ్బారావు 86వ జయంతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీ ముఖ్య అతిధిగా హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ ఒక చిన్న పట్టణం నుండి బార్ కౌన్సిల్ ఛైర్మన్‌గా ఎదిగి విశాఖ మేయర్‌గా, వుడా ఛైర్మన్‌గా విశాఖ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఎంపీ హరిబాబు చేతులమీదుగా ప్రారంభించారు.

# 29వ రోడ్డు భద్రతా వారోత్సవాల ప్రచార రథం ప్రారంభం



విశాఖపట్నం: 29వ రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా జిల్లా కలెక్టర్ జి.సృజన ప్రచార రథాన్ని జెండా ఊపి ప్రారంభించారు. ఈ ప్రచార రథానికి ఉన్న ఎల్‌ఇడి స్క్రీన్‌ను పరిశీలించారు. అలాగే రవాణా శాఖ ఆధ్వర్యంలో రూపొందించబడిన లఘు చిత్రాల ప్రదర్శన కూడా చూశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆడియో మరియు వీడియో ద్వారా రహదారి భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించడము చాలా అవసరమని అన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో మరియు కూడళ్ళలో ఈ ప్రచార రథము ద్వారా రహదారి భద్రతపైన అవగాహన కల్పించడం వలన ప్రమాదములు నివారించేందుకు కృషి చేయవచ్చునని తెలిపారు. లఘు చిత్రాల ద్వారా అవగాహన కల్పించడం ద్వారా ప్రమాదాలు గల కారణాలు మరియు నివారించే మార్గాలు ప్రజలకు త్వరగా అర్థమౌతాయని అన్నారు. ఇప్పటికే 21శాతం మరణాలు తగ్గించడం ద్వారా ప్రథమస్థానంలో వున్న విశాఖపట్నం జిల్లా ఈ సంవత్సరం కూడా ఈ విధంగానే రహదారి మరణాలను తగ్గించడంలో ప్రథమస్థానంలో నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఉప రవాణా కమిషనర్ డా.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రహదారి భద్రతపై అవగాహన కల్పించేందుకు గ్రామీణ విశాఖ మరియు సిటీకి వేరువేరుగా రెండు ప్రచార రథాలను ఏర్పాటు చేశామని తెలిపారు.

విశాఖపట్నం రవాణాశాఖ నిర్ణయించిన లఘుచిత్రాలతో పాటు రహదారి భద్రతపై రూపొందించిన కరపత్రాలను పంపిణీ చేయటం జరుగుతుందని తెలిపారు.

# ప్రత్యేక హోదా మాహక్కు

### అనకాపల్లి ఎంపీ ముత్తంశెట్టి



పరవాడ : ప్రత్యేక హోదా మాహక్కు అని అది సాదించేవరకు ఉద్యమం అగదని అనకాపల్లి ఎంపీ ముత్తం శెట్టి శ్రీనువాసురావు అన్నారు. నాల్గోవరోజు సైకిల్‌యాత్రను లంకెలపాలెం, మంత్రిపాలెం, కన్నూరు, పెదముషిడివాడ, తదితర గ్రామాలలో జరిగే సైకిల్ యాత్రను మంగళవారము అనకాపల్లి ఎంపీ ముత్తంశెట్టి శ్రీనువాసురావు, పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారయణ మూర్తితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ ముత్తంశెట్టి శ్రీనువాసురావు మాట్లాడుతూ. ఈ నెల 29 వరకు ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నామన్నారు. హోదా ఇస్తామని హామీ ఇచ్చిన మోడీ సర్కార్ హామీ అమలు చేయకుండా 5 కోట్ల ఆంధ్రులను మోసం చేశా రన్నారు. చంద్రబాబు చేపట్టిన ధర్మ దీక్షతో దేశం మొత్తం ఎపి గురించే చర్చ జరుగుతోందని తెలిపారు.ఈ యాత్రలో పెందుర్తి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బండారు అప్పలనాయుడు, పరవాడ ఎంపిపి మాసవరపు అప్పలనాయుడు, జిల్లా కార్య నిర్వాహక కార్యదర్శి రౌతుశ్రీనువాస్, వైస్ ఎంపీపీ చింతకాయల ముత్యాలు సుజాత, మండలపార్టీ ప్రెసిడెంట్ బొండా సన్ని దేముడు, మండల టీడీపీ ప్రధాన కార్యదర్శి పైల రామచంద్రరావు, రౌతుమూర్తి, రెడ్డిశ్రీనువాసురావు, మండలం లోని సర్పంచ్, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

## అడివివరం బీసీ గురుకుల పాఠశాలలో మే 8 వరకు సమ్మర్ క్యాంప్




సింహాచలం : అడివివరం బీసీ గురుకులపాఠశాలలో విద్యార్థులకు ఎం జె పి ఏ పి బి సీ డబ్ల్యూ ఆర్ ఈ ఐ అమరావతి వారు సమ్మర్ క్యాంప్ 2018 విద్యార్థిని విద్యార్థులు కొరకు ఏర్పాటుచేశారు ఈ సమ్మర్ క్యాంపు ను బి సీ వెల్ఫేర్ స్టేట్ సెక్రటరీ కృష్ణమోహన్ గారు జ్యోతిప్రజ్వలన గావించి ఈ సమ్మర్ కాంప్ ను ప్రారంభించారు ఈ సమవేశం లో అతిధులు మాట్లడుతూ ఈ సమ్మర్ కాంప్ వలన విద్యార్థిని విద్యార్థులకు లీడర్ షిప్ స్కిల్స్ అభివృద్ధి అవుతాయని అంతేకాకున్న హయ్యర్ లెవెల్ స్కిల్స్ అభివృద్ధి చెందడమే కాకున్నా ప్యూచర్ లో ఎంతో కాంపిటేషన్ ఎదుర్కోవాల్సి ఉంటుందని అందుకు ఈ కాంప్ ఎంతో ఉపయుక్తం అవుతుందని అన్నరు అంతేకాకున్న సోషల్ సైన్స్ మ్యాథ్స్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ లో పట్టు సాధిస్తారని ఇది మున్ముందు చదివే చదువులకు ఎంతో ఉపయుక్తం అవుతుందని అన్నారు మనకి స్కూల్ లో ఫస్ట్ క్లాస్ మార్క్స్ వస్తే జిల్లా లెవల్ లో వెళ్లేసరికి మనలాంటి వాళ్ళు బోలెడు మంది ఉంటారని రాష్ట్ర లెవల్ లో వెళ్లే సరికి కంపిటిషన్ ఎక్కువ అవుతుందని అందుకే స్కిల్స్ డెవలప్ చేసుకొంటే పోటీ ప్రపంచంలో మనం నిలవగలమని సమ్మర్ కాంప్ కు వచ్చిన స్టూడెంట్స్ సమ్మర్ కాంప్ పూర్తయ్యాక ఇది సక్సెస్ కాంప్ క్రింద మలుచుకోవాలన్నారు ఇంతప్రకృతి రమణీయత మద్య మీకు కాంప్ ఏర్పాటుకావడం అదృష్టమన్నారు ఈ కాంప్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ నాగేశ్వరరావు ప్రకాష్ రావు పూర్వ విద్యార్థి ప్రొహిబిషన్ ఎక్సయిజ్ ఆఫీసర్ శ్రీనాధుడు ప్రిన్సిపల్ కె బి బి రావు ఇతర ఉపాధ్యులు పాల్గొన్నారు.

## మండల పరిషత్ అభివృద్ధి అధికారి రమేష్ రామన్‌కు రాష్ట్రస్థాయి అవార్డు

అనంతగిరి : జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా రాజమండ్రి సమీపంలో ద్వారపూడిలో రాష్ట్ర స్థాయి అవార్డుల కార్యక్రమమనకు అనంతగిరి మండల పరిషత్ అభివృద్ధి అదికారి యన్ రమేష్‌రామన్ కు ప్రతిష్టాత్మకమైన రాష్ట్ర స్థాయి ఆవార్డునకు ఎంపిక అయ్యారు. 2017-18 ఆర్ధిక సంవత్సరమునకుగాను గ్రామీణ అభివృద్ధి శాఖ మరియు ఉపాధిహామీ పథకంలో ప్రభుత్వ పథకాలను అత్యున్నత స్థాయిలో అమలుపరచడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆవార్డునకు ఎంపిక చేశారు.

మండలంలోగల 10500 కుటుంబాలకు గాను 80 శాతంపైగా కుటుంబాలకు ఉపాధిహామీలో పని కల్పించుటకు 8.50 లక్షల పనిదినాలు 5500 కుటుంబాలకు 100రోజుల పని దినాలు కల్పించడం సగటు వేతనం 196రుపాయలు కుగాను 183రుపాయలు వేజ్ పేమెంటు కల్పించడం ఉపాధి హామీ కూలీలకు 15 కోట్లకు పైగా వేతనంచెల్లించడం సుమారు 800ఫారం పాండ్లు త్రవ్వి భూగర్భ జలాలను పెంపొందించడం మూడు వేల ఎకరాలలో కాఫీప్లాంటేషన్ చేయించుట మండలంలో 3678 పించన్లు ఏజన్సీ ప్రాంతంలో సకాలంలో చెల్లించడం జరుగుతున్నది



పైన తెలిపిన కొలమానాలద్వారా రాష్ట్రస్థాయి అవార్డుకు ఎంపిక చేయడమైనది కనుక ఎంపీడీఓ యన్ ?మేష్ రామన్‌కి సన్మానం జరపాలని ఎమ్‌జియన్‌ఆర్‌ఈజీయస్ అధికారులు సిబ్బంది కలసి చేస్తున్నామని తెలిపారు.

# ప్రత్యేక హోదా కోసం సైకిల్ ర్యాలీ

### ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ



సబ్బవరం: ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇచ్చి తీరాల్సిందేనని పెందుర్తి ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. పరవాడ మండలంలో సైకిల్ ర్యాలీ పూర్తి చేసుకుని సబ్బవరం మండలం పైడివాడ అగ్రహారం గ్రామంలో మంగళవారం ప్రత్యేక హోదా కోసం సైకిల్ ర్యాలీ మండల తెలుగుదేశం నాయకులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బండారుకి మహిళలు హారతులు ఇచ్చి ర్యాలీని ప్రారంభించారు. అక్కడ నుంచి ఎరుకునాయుడు పాలెం మీదుగా అసకపల్లి నుంచి బాట జంగాల పాలెం వరకు సైకిల్‌ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు చేపట్టిన ర్యాలీ చాలా ఉత్సాహంగా నిర్వహించారు. ఈ ర్యాలీలో నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు, హోదాతోనే ఆంధ్ర రాష్ట్రానికి అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ప్రత్యేక హోదా సాధన కోసం సైకిల్ సత్తా చాటుదామన్నారు. ప్రత్యేక హోదా పోరులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మిడతాడ మహాలక్ష్మి నాయుడు, పెందుర్తి ఇన్‌ఛార్జి బండారు అప్పలనాయుడు, గండి దేముడు, దొడ్డి ప్రకాష్, శరగడం శంకరరావు, భర్నికాన సాయినాధరావు, గవర అప్పారావు, దాసరి రమణ, అక్కిరెడ్డి, దుర్గనాయుడు, రామలక్ష్మి, కరణం రామునాయుడు, బోకం అర్జున్, ఎం.అక్కుబాబు, పల్లా తాతారావు తదితరులు పాల్గొన్నారు.

## అసైన్డ్ భూములను అర్హులైన లబ్ధిదారులకు అందజేయాలి




నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం వద్ద నిరసన చేస్తున్న దృశ్యం

నర్సీపట్నం : కోటవురట్ల మండలం పందూరు అసైన్డ్ భూములను అర్హులైన లబ్ధిదారులకు అంద జేయాలని మంగళవారం నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయం ఎదుట దీక్ష చేపట్టారు.

ఈ సందర్భంగా సమాచార హక్కు ప్రచార ఐక్యవేదిక రాష్ట్ర కార్యదర్శి వై.మాకిరెడ్డి మాట్లా డుతూ కోటవురట్ల మండలం పందూరు గ్రామంలో ల్యాండ్‌సీలింగ్ భూములు అనర్హులకు అప్పగించారని నిరసన తెలియజేస్తున్నామన్నారు.

రెవెన్యూ అధికారులు ఈ భూముల వ్యవహారంపై విచారణ జరిపి పందూరు ల్యాండ్ సీలింగ్ భూసమస్యకు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీలపై లాఠీఛార్జిని నిరసిస్తూ రాస్తారోకో

### రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మ దగ్ధం




అరకులోయ : మండల కేంద్రంలో మంగళవారం అంగన్‌వాగీ కార్యకర్తలు లాఠీఛార్జికి నిరసిస్తూ అరకులోయ నాలుగురోడ్లు జంక్షన్ వద్ద రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. విశాఖపట్నం కలెక్టర్ ఆఫీసు వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు సమస్యలపై ధర్నా చేస్తుండగా పోలీసులు లాఠీఛార్జి చేశారు. అంగన్‌వాడీ కార్యకర్తలు బయోమెట్రిక్ విధానం రద్దు చేయాలని, స్కూల్‌లో వెళ్ళి బయోమెట్రిక్ చేయాలంటే భౌగోళి కంగా ఇబ్బంది తప్పడం లేదన్నారు.

ఇటువంటి విషయాలు ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుని ఎ సెంటర్ ఆ సెంటర్‌లోనే బయోమెట్రిక్ పెట్టాలని అంగన్‌వాడీ కార్యకర్తలు ధర్నా చేస్తూ రాస్తారోకోలో పాల్గొన్న సిఐటియు డివిజన్ అధ్యక్షుడు ఉమా మహేశ్వర రావు, అంగన్‌వాడీ కార్యకర్తలు ఎస్.జానకి, కె.భాను, వి.భీమల, సన్యాసమ్మ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతి కళాశాలల క్రీడా మైదానంలో అథ్లెటిక్ వేసవి శిబిరం ప్రారంభం

అచ్యుతాపురం : ప్రశాంతి కళాశాలల క్రీడా మైదానంలో అథ్లెటిక్ వేసవి శిబిరంను ఛైర్మన్ డి.ప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. నెలరోజుల పాటు జరిగే ఈ శిబిరంలో 5 నుండి 14 సంవత్సరంలలోపు బాలబాలికలు అర్హులన్నారు. రన్నింగ్, హైజంప్, లాంగ్ జంప్ తదితర క్రీడలలో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస రావు తెలిపారు. మొత్తం 50మందిని ఎంపిక చేసి ఈ శిక్షణ ఇస్తారని తెలిపారు. జిల్లా క్రీడాప్రాధికార సంస్థ మరియు జిల్లా అథ్లెటిక్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో ఈ శిబిరం నిర్వ




## నేడు ప్రత్యేక హోదాకై సైకిల్ ర్యాలీ

### పాల్గొననున్న మంత్రి అయ్యన్న

గొలుగొండ : మండలంలో ఆరు గ్రామాల్లో ప్రత్యేక హోదా పై భారీ సైకిల్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు మార్కెట్ కమిటీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు తెలిపారు. మంగళవారం ఆయన జోగుంపేటలో విలేకరులతో మాట్లాడారు. బుధవారం పాత కేడిపేట గ్రామంలో మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ర్యాలీని ప్రారంభిసా ్తరన్నారు. సిహెచ్.నాగాపురం, కొంగసింగి, ఏఎల్‌పురం గ్రామాల్లో నిర్వహిస్తున్న ర్యాలీకి మండలంలో పార్టీలకు అతీతంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి ప్రజల అందరూ పాల్గనాలని ఆయన కోరారు.

# వాసుపల్లి వెంటే మేమంతా

## 23వ వార్డు సమన్వయ కమిటీ పెద్దలు



విశాఖపట్నం : ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ 'దళిత బాంధవుడు' అని 23వ వార్డు సమన్వయ కమిటీ పెద్దలు, సభ్యులు అన్నారు. దళితుల కోసం అసెంబ్లీలో గళమెత్తిన గొప్పనాయకుడని కితాబునిచ్చారు. కార్పొరేటర్, ఎమ్మెల్యేలుగా దళితులను చూడాలని ఆకాంక్షను వ్యక్తంచేశారన్నారు. అటువంటి గొప్ప నాయకుని పట్ల కొందరు అనుచిత వ్యాఖ్యలు చేయడం గర్హనీయమని విచారం వ్యక్తంచేశారు. పార్టీ వ్యతిరేకులతో మాకు సంబంధంలేదని మేము ఎమ్మెల్యే వెంటే ఉంటామని వెల్లడించారు. పార్టీ కొసం అహర్నిశలు శ్రమిస్తామని తెలిపారు. ఎమ్మెల్యేను కలిసి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి కేదారి లక్ష్మీ, 23వ వార్డు అధ్యక్షుడు బంగారి రవిశంకర్, జిఫ్రుల్లా, నాసిప్, వెంకటరెడ్డి, త్రినాద్, రాంబాబు, సుబ్బారెడ్డి, సంజిదాబేగం, జి. నాగేశ్వరరావు, రంగారావు, శ్రీనివాస్, రాము, రెడ్డి రమణ ఇంధన భద్రరావు, బొండా సింహాచలం పాల్గొన్నారు.

# హౌసింగ్ శాఖకు కేంద్ర అవార్డు

యానాం : చిన్న రాష్ట్రాలు కేంద్రపాలిత విభాగంలో ప్రధానమంత్రి అవాజ యోజన పథకాన్ని సద్వినియోగంచేసి సుమారు 10000 గృహాల నిర్మింపచేసిన పుదుచ్చేరి హౌసింగ్‌శాఖకు కేంద్ర ప్రభుత్వం అవార్డును ప్రకటించింది. ప్రదాన మంత్రి నరేంద్రమోది శనివారం రూ10 లక్షల నగదు, ప్రశాంసా పత్రాన్ని అందచేసినట్లు ఆరోగ్య, గృహనిర్మాణ శాఖల మంత్రి మల్లాడి క్రిష్ణారావు తెలిపారు. కలెక్టర్ సత్యేంద్రసింగ్ దుర్సవంత్, గృహనిర్మాణ శాఖ కార్యదర్శి పి. జవహర్, ప్రధాన మోది నుంచి అవార్డు స్వీకరించిన మల్లాడిని కలిసి మర్యాదపూర్వకంగా ప్రదర్శించారు. వీరిని మల్లాడి అభినందిం చారు. యానాం ప్రజాపనులశాఖలో 2005 నుండి పనిచేస్తున్న 150 మంది సిఎల్ఆర్ ఉద్యోగులలో 21 మందికి మాత్రమే సర్వీస్ రెగ్యులేరేజ్ కాగా మిగిలినవారిని సీనియార్టీ ప్రకారం క్రమబద్ధీకరించాలన్న అంశంపై పుదు చ్చేరి ప్రజాపనులశాఖ మంత్రి ఎ. నమ్మశివాయం డెవలప్‌మెంట్ కమీషనర్ అంబరిష్‌తో మంత్రి మల్లాడి చర్చించారు. ఆ తరువాత విధులలో చేరిన తాత్కాలిక ఉద్యోగులకు 21 రోజులు పనిదినాలుగా వేతనం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ నెలాఖరు నాటికి యానాంకు సంబంధించిన ఈ ఫైల్ మంత్రి కార్యాలయం చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.



*సింహాచలం ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా కేటాయించాలని ప్రత్యేక హోదా ఆంధ్రులు హక్కు అంటు సింహాచలం రూరల్ హెల్త్ సెంటర్ డాక్టర్లు మరియు స్టాఫ్ ఆధ్వర్యంలో నినాదాలు చేపట్టారు ఈ కార్యక్రమంలో డాక్టరు జగదీష్ గారు పార్వతిగారు మురళీధర్ గారు ఇతర ఏ యెన్ ఎం ల ఆశ వర్కర్స్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు*

# ప్రజలు అప్రమత్తముగా ఉండాలి

## ఆర్.డి.వో రఘుబాబు వెల్లడి

కాకినాడ : ఇన్ కాయిస్ మరియు రాష్ట్ర ప్రకృతి వైపరీత్యాల శాఖ ఆదేశముల మేరకు రాగల 24 గంటలలో తీర ప్రాంతము నందు సముద్రపు అలలు ఉవ్వెత్తున ఎగిసిపడే అవకాశము హెచ్చరికలు జారిసేసిన నేపధ్యములో కాకినాడ డివిజన్ నందు తీర ప్రాంతములు అయిన ఉప్పాడ కొత్తపల్లి, కాకినాడ రూరల్, కాకినాడ అర్బన్, కరప, మరియు తాళ్ళరేవు మండలాలు నందు రెవిన్యూ యంత్రాంగము అప్రమత్తముగా ఉండాలని ముఖ్యముగా సముద్ర తీర ప్రాంతములో ఏ విధమైన పర్యాటకులను అనుమతించరాదని, ముఖ్యముగా మత్సకారులు సముద్ర ఉదృతి నేపద్యములో వేటకు వెళ్ళకుండా అప్రమత్తంగా ఉండాలని తీర ప్రాంత మండల ప్రజానికానికి తీవ్రత సమాచారము గ్రామస్థాయిలో ఎప్పటికప్పుడు తెలియపరచాలని ముఖ్యముగా రెవిన్యూ, పోలీసు మరియు మత్సశాఖ లు అప్రమత్తముగా ఉండి రక్షణ చర్యలు తీసుకోవాలని కాకినాడ ఆర్.డి.వో రఘుబాబు ఆదేశించియున్నారు.

# నైతిక విలువలు దిగజారిపోతున్నాయి:ఎంఎ బేగ్

## ఆసిఫాపై అత్యాచారానికి నిరసనగా ఎపెక్స్ విద్యార్థుల ర్యాలీ




కాకినాడ : దేశంలో మహిళలపై, చిన్నారులపై జరుగుతున్న హత్యాచారాలు నిరసనగా జగన్నాధపురం ఎపెక్స్ స్కూల్ విద్యార్థులు,సిబ్బంది నిరసనర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎపెక్స్ డైరెక్టర్ ఎంఎ బేగ్ మాట్లాడుతూ నేటికాలంలో నైతిక విలువలు దిగజారిపోతున్నాయన్నారు.

ఇటీవల ఆసిఫాపై జరిగిన అకృత్యం తమకు మనస్సులను కలచివేసిందన్నారు. భవిష్యత్‌లో ఇటువంటి హేయమైన చర్యలు జరుగకుండా దోషులను కఠినంగా శిక్షించాల న్నారు. అనంతరం ఉపాధ్యాయిని ఫాతిమా మాట్లాడుతూ ఆసిఫా సంఘటన సభ్యసమాజం తలదించుకోవాలన్నారు. మహిళలను, చిన్నారులను వేధించే వారిని శిక్షించేందుకు కఠినమైన చట్టాలను తీసుకురావాలని స్థానిక గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందజేసారు..ఈ ర్యాలీ జగన్నాద పురం ,ఒన్ టౌన్ పోలీసు స్టేషన్ మీదుగా సాగినర్యాలీలో విద్యార్ధిని విద్యార్థులు, ఉపాధ్యాయులు,సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్రగయాలు

తాళ్లరేవు : సొల్లంగి 216 జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహన దారులు ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. కాకినాడ డ్రైవర్స్ కాలనీ నుంచి యానాంవైపు వెళుతున్న ద్విచక్ర వాహనాన్ని ఎదురుగా వస్తున్న కారు ఢీకొట్టడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ఘటనలో ద్విచక్రవాహనంపై ప్రయణిస్తున్న నేతికొండ ప్రసాద్, బద్రి ఆదిలకు తీవ్ర గాయాలయ్యాయి కారు డ్రైవర్ నీలపాల శ్రీనివాసరావు ఆగకుండా సొల్లంగి పర్యాటక కేంద్రంవైపు తప్పించుకొనే ప్రయత్నంచేసాడు ఇది గమనించిన స్థానికులు కారును వెంబడించి పట్టుకొని నిలదీసారు. మానవత్వం లేకుండా గాయాలపాలయ్యనవారిని నడిరోడ్డుపై వదలటంఏమిటని ప్రశ్నించారు. అనంతరం అదే కారులో క్షతగాత్రులను కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేందుకు చొరవతీసుకున్నారు.

# సంత్ నిరంకారి మిషన్ మానవ – ఏకత్వ దివాసము



విశాఖపట్నం : మంగళవారంనాడు స్థానిక వన్‌టౌన్ ఏరియాలోగల మిరిపురి భవనంలో సాయంత్రం సంత్ నిరంకారీ మిషన్‌వారి మానవ ఏకత్వ దివాసము నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిధిగా విశాఖజిల్లా అధ్యక్షులు మిరిపూరి ప్రేమ్‌జీ విచ్చేసి మాతా సవీందర్ దూరదేవ్‌జీ మహారాజ్ చెప్పే బోధనలను వెల్లడించారు. అందరితో కలసిమెలసి ముందుకు సాగే మార్గం సుగమవుతుందని వెల్లడించారు. ఈ యొక్క కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. అలాగే అధ్యక్షులు ప్రేమ్‌జీ, పి.వి.రావు, సత్యనారాయణరాజు, రత్నకర్, జి రాము, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వినియోగదారుల అవగాహనా సదస్సు

భీమునిపట్నం : చిట్టివలస విద్యుత్ ఉపకేంద్రం ఆధ్వర్యంలో మంగళవారం అవగాహనా సదస్సు సంగివలస విద్యుత్ కేంద్రం వద్ద నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈ ఎస్. వి.రామ్మూర్తి మాట్లాడుతూ లో ఓల్టేజ్ సమస్యలు,వ్రేలాడే తీగలు ఉన్న ఫిర్యాదు చేస్తే సమస్య పరిష్కరించబడుతుందనీ అన్నారు. కాగా వినియోగదారులు ఈ కార్యక్రమానికి హాజరయి తమ సమస్యలు చెప్పారు. మండలం లోని తాళ్ళవలస గ్రామం నుండి విద్యాధరి అనే మహిళ కరెంట్ బిల్లు ఎక్కువ వచ్చినట్లు చెప్పారు. పద్మనాభం మండలం, సింగనబంద గ్రామం నుండి పైడినాయుడు సోలార్ అగ్రికల్చర్ గురించి అడిగారు. ఇంక ఈ కార్యక్రమంలో అత్యధికంగా వినియోగదారులు పాల్గొన్నారు.

# నిర్లక్ష్యంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు

## ఎమ్మెల్యే పీలా



అనకాపల్లి : కశింకోట గ్రామాలలో పారిశుధ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటానని అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ హెచ్చరించారు. మండలంలో నర్సింగబిల్లి గ్రామంలో సైకిల్ యాత్రలో భాగంగా ఆయన పర్యటించారు. గ్రామంలో అపరిశుభ్రంగా కాలువలను రోడ్లను, చూసి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసారు. పంచాయితీ అధికారిణిని పిలిపించారు. ఆపారిశుధ్యంపై నిలదీసారు. ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇటువంటి పరిణామాలు పునరావృతం అయితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంఅరదబాబునాయుడు గ్రామాల అభివృద్ధికి నిధులు పుష్పలంగా మంజూరు చేస్తుంటే, అధికారుల నిర్లక్ష్యం వలన ప్రభుత్వానికి ప్రజా ప్రతినిధులకు చెడ్డపేరు వస్తుందని, ఆవేదన వ్యక్తం చేసారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కేంద్రంపై చేస్తున్న న్యాయ పోరాటంపై ప్రజలకు వివరించారు. బిజేపి ప్రభుత్వం రాష్ట్రానికి చేస్తున్న అన్యాయం గురించి, ప్రసంగించారు. ముందుగా మండలంలోని, చింతలపాలెం, జె. తుని తదితర గ్రామాల్లో సైకిల్ యాత్రనిర్వహించి పార్టీ జెండాను ఆవిష్కరించారు. దివంగత ఎన్టీఆర్ విగ్రాహనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. మూడు గ్రామాలలో ప్రజలను సమస్యలపై అడిగితెలుసుకున్నారు. ఆర్.ఈ.సి.ఎస్. చైర్మన్ మలసాల రమణరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ కాయల మురళీ, మళ్లసురేంద్ర,తో పాటు మంథల పార్టీ నాయకులు, గ్రామ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో సైకిల్ యాత్రలో పాల్గొన్నారు.

# పెద్దాపురంలో ధ్యానమందిరం




పెద్దాపురం : మాణిక్యగురు పెరమిడ్ సొసైటీ ఆధ్వర్యంలో పెద్దాపురం వక్కలంకవారి వీధి, దర్గా సెంటర్ వద్ద సుమారు రూ. 40 లక్షలతో మాణిక్యగురు పిరమిడ్ ధ్యానమందిరం నిర్మించుటకు కార్యక్రమము మొదలు పెట్టబడినదని నిర్వాహకులు అత్తెం వీరభద్రరావు తెలిపారు. ఈ ధ్యానమందిరం పెద్దాపురం పట్టణంలో ప్రప్రథమ ధ్యానమందిరమని, ఈ మందిరంలో ఒకేసారి 40 మంది ద్యానం చేయుటకు ఏర్పాట్లు చేయుచున్నట్లు తెలిపారు. మందిరంపై 25 × 25లతో పిరమిడ్ నిర్మాణం జరుపుటకు ఏర్పాటుచేయనున్నట్లు వీరభద్రరావు తెలిపారు. ఈ పిరమిడ్ నిర్మాణానికి మహాయజ్ఞంలో ప్రతిఒక్కరు తమవంతు సహాయ సహకారాలు అందించాలన్నారు. మాణిక్యగురు పిరమిడ్ సొసైటి పెద్దాపురం, కరూర్ వైశ్య బ్యాంకు, అకౌంట్ నెం. 1428155000138227 మరియు ఐఎఫ్ఎస్‌సి : కెవిబిఎల్ 0001428 పెద్దాపురంలకు విరాళాలు ఇచ్చుదాతలు పైఅకౌంట్‌లో జమచేయవచ్చు మరియు అత్తెం వీరభద్రరావుకు స్వయంగా అందచేసి రసీదు పొందవచ్చుని నిర్వాహకులు తెలిపారు.

# ఉన్నతంగా లక్ష్యాలు ఎంచుకోవాలి

యానాం : విద్యార్థులు తమ లక్ష్యాలను ఉన్నతంగా ఎంచుకొని వాటిసాధనకు కృషిచేయాలని యానాం సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గిడ్ల సత్య నారాయణ అన్నారు. స్థానిక రాజీవ్ గాంధీ ప్రభుత్వ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో బాలిక సాదకారికపై నిర్వహించిన ముగింపు సభకు ఆయన ముఖ్యఅతిధిగా విచ్చేసి మాట్లాడారు. ఉన్నతమైన లక్ష్యం ఉంటేనే రాణించగలరన్నారు. విద్యార్థులు ఆయా కోర్సులలో బట్టిబటి చదవడం వలన తాత్కాలికంగా మంచి మార్కులు సాధించినా ఆయా అంశాలపై పట్టు సాధించలేరన్నారు. విజ్ఞానాన్ని పెంపొందించుకోవడానికి గ్రంధాలయాలను ఉపయోగించుకోవాలన్నారు. అంబేద్కర్ ఉన్నత లక్ష్యలను ఎంచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించి దేశానికి ఆదర్శప్రయుడిగా వెలుగొందుతున్నారని అటువంటి మహనీయుడు జీవిత చరిత్రలను అధ్యాయనం చేయడంవలన ఎన్నో మెలకువులు తెలుస్తాయన్నారు. దానివలన ఏఏ కోర్సులలో చేరాలన్నది, దాని వలన ఎన్నో ప్రయొజనాలు కలుగుతాయన్నారు. ఈ సభలో విద్యాశాఖ అధికారి కాలేసాయినాథ్ మాట్లాడుతూ కుటుంబంలో తల్లి, విద్యావంతురాలు అయితే ఆ కుటుంబం యావత్తు సమాజంలో గౌరం పొందుతారన్నారు. ఈ సభలో సర్వశిక్షాభియన్ కోఆర్డినేటర్ కె. ప్రభాకరరావు, స్కూల్ హెచ్ఎం జి. సూర్య నారాయణ, ఆరోగ్యశాఖ వైద్యురాలు డాక్టర్ షర్మిళ, డ్రాయింగ్ టీచర్ ముమ్మడి వీర నాగ ప్రసాద్, బి. మీనాకుమారి, పి. పద్మశ్రీ, పి. రోజా రాణి, నళిని, నాగలక్ష్మీ, కె. సాంతకుమారి, ఎన్. సురేష్‌కుమార్, ఐవికె మోహన్, గంగరాజు, సిహెచ్ మల్లిబాబు,శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## అసీఫా ఆత్మకు శాంతి కలగాలని చిన్నారుల ప్రదర్శన



*భీమునిపట్నం స్థానిక బ్యాంకు కాలనిలో జమ్మూకాశ్మీర్ లో హత్యకు గురి అయిన అసీఫా ఆత్మకు శాంతి కలగాలని కొవ్వొత్తులు వెలిగించి బ్యాంకు కాలనికి చెందిన చిన్నారులు నివాళులర్పించారు. నిందుతులను కటినంగా శిక్షిం చాలని మానవ మృగాలను సమజం నుంచి తరిమి కొట్టాలని కోరారు .ఈ కార్యక్రమంలో శరత్, పక్కి. వినయ్(సోను), సాయి పాల్గొన్నారు.*

# రాష్ట్ర ఎస్సీ,ఎస్టీల ఐక్య వేదికపై అవగాహన సదస్సు

అన్నవరం : తూ.గో.జిల్లా అన్నవరం స్థానిక అన్నపూర్ణ హోటల్ నందు జరిగిన దళితుల సభలో దళితులకు వజ్రాయుదం అయినటువంటి ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని నిర్వీర్యం చేస్తూ ఇటీవలి కాలంలో మార్చి 20వ తేదీన అత్యున్నతమైన న్యాయస్థానం సుప్రీంకోర్టు తీర్పును ఇచ్చింది. అయితే దీనికి నిరసనగా ఏప్రిల్ 2వ తేదీన జరిగిన భారత్ బంద్‌లో దళిత సోదరులు అనేక మంది అమరులైనారు.ఈ చట్టాన్ని యధావిధిగా కొనసాగించాలని ఏప్రిల్ 17వ తేదీన విజయవాడలో జరిగిన సభలో పలు పార్టీలకు సంభంధమైన కాంగ్రెస్, సిపిఎమ్, సిపిఐ, మాల మహానాడు, మాదిగ దండోరా నాయకులు,వివిధ వివిధ కుల సంఘం వారు కోరారు. ఈ యొక్క ఉద్యమాన్ని దేశ వ్యాప్తంగా విస్తరించాలన్న ఉద్దేశ్యంతో అమలాపురం మాజీ ఎంపీ జివి.హర్షకుమార్ ఆద్వర్యంలో మే 18వ తారీఖున లక్ష మందితో గుంటూరు నుండి అమరావతి వరకు మిలీనియమ్ పాదయాత్ర చేపట్టడానికి శ్రీకారము చుట్టారు. దీనిలో భాగంగా జివి.హర్షకుమార్ తనయుడు జివి శ్రీరాజ్ నేతృత్వంలో శ్రీకాకుళం నుండి బస్సు యాత్రగా బయలుదేరి వివిధ జిల్లాల దళితులను, ప్రజలను కలుసుకోవడం జరిగింది. ఈ బస్సు యాత్ర అన్నవరం రాగానే స్థానిన దళిత నాయకులు మాజీ ఎంపీపీ శెట్టిబత్తుల.కుమార్ రాజా నాయకత్వంలో దళిత యువకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన పాత్రికేయుల సమావేశంలో ఎస్సీ చట్టాలను నిర్వీర్యం చేయకుండా చేయవలసిన బాద్యత ప్రభుత్వానిదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ కుమార్, ఎర్రా.రామకృష్ణ, గెడ్డం. శ్రీను, ఎస్.కిరణ్, బివిఎస్వీ.ప్రసాద్, బత్తుల.రవికుమార్, పి.నాగార్జున, కొవ్వాడ.చిన్న, పలివెల. కొండల రావు, ఇందుగబల్లి. సత్తిబాబు, మడికి.సొమరాజు తదితరులు పాల్గొన్నారు.




***ఆసిఫాపై అత్యాచారాన్ని ఖండిస్తు నిరసన ప్రదర్శన చేస్తున్న ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక ఎల్ఐసి బిల్డింగ్ వద్ద నల్లరిబ్బన్‌లు ధరించి నిరసన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎన్ మాధవి, వెంకట్రావ్, శ్రీసాహు మరియు ఉద్యోగులు, ఏజెంట్లు, అధికారులు పాల్గొన్నారు.***

# నా రికార్డు బద్దలు చేసేది అతనే : సచిన్



ముంబై : వన్డేల్లో తన పేరిట ఉన్న అత్యధిక సెంచరీల (49) రికార్డును టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లి బద్దలు కొడుతాడని దిగ్గజ క్రికెటర్ సచిన్ టెండూల్కర్ అభిప్రాయపడ్డాడు. క్రికెట్ చరిత్రలో? చెరుగని ముద్ర వేసుకున్న సచిన్ నేడు 45వ పుట్టినరోజు జరుపుకుంటున్న విషయం తెలిసిందే. తన పుట్టిన రోజు సందర్భంగా ఏర్పాటు చేసిన ఓ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న సచిన్ తన రికార్డు బ్రేక్ అనంతరం కెప్టెన్ కోహ్లితో షాంపెన్ బాటిల్‌ను పంచుకుంటానన్నాడు.

"నేను అతనికి షాంపెన్ బాటిల్‌ను పంపించను. నా రికార్డును అధిగమించిన అనంతరం నేనే స్వయంగా వెళ్లి అతనితో షాంపెన్ బాటిల్‌ను పంచుకుంటా." అని సచిన్ వ్యాఖ్యానించాడు. ఇక కోహ్లి బ్యాటింగ్‌లో సూపర్ ఫాస్ట్ ట్రైన్‌లా దూసుకుపోతున్నాడు. ముఖ్యంగా గత నాలుగేళ్లుగా అతను స్థిరంగా రాణిస్తున్నాడు. వన్డేల్లో? ఇప్పటికే 35 సెంచరీలు సాధించిన కోహ్లి.. సచిన్ రికార్డు (49)ను అధిగమించడానికి మరో 15 సెంచరీల దూరంలో ఉన్నాడు. ఇదే ఫామ్‌తో రాణిస్తే మరికొద్ది రోజుల్లోనే కోహ్లి ఈ ఘనతను అందుకుంటాడు. ప్రస్తుత తరంలో ఈ రికార్డు అధిగమించే శక్తి కోహ్లికి మాత్రమే ఉంది. ఈ విషయాన్ని టీమిండియా మాజీ డాషింగ్ ఓపెనర్ వీరేంద్ర సెహ్వాగ్ సైతం పేర్కొన్నాడు. గతంలో సోషల్ మీడియా వేదికగా ఓ అభిమాని అడిగిన ప్రశ్నకు సెహ్వాగ్.. వన్డేల్లో కోహ్లి 62 సెంచరీలు సాధిస్తాడని తెలిపాడు.

సచిన్ స్పూర్తితోనే క్రికెట్‌లోకి.. చాలా ఇంటర్వ్యూల్లో కోహ్లి సచిన్ స్పూర్తితోనే క్రికెట్ కెరీర్‌ను ఎంచుకున్నట్లు స్పష్టం చేశాడు. 'సచిన్ వల్లనే నేను క్రికెట్ ఆడటం మొదలు పెట్టా. అతను దేశానికి చేసిన సేవ నాకు స్పూర్తిని కలిగించింది. నేను చాలా అద ృష్టవంతుడిని. నా కెరీర్ ప్రారంభ దశల్లో సచిన్‌తో ఆడాను. అతని సూచనలతో నా ఆటను మెరుగుపరుచుకున్నా. అతనెప్పుడు యువ ఆటగాళ్లకు స్పూర్తేనని' కోహ్లి ఓ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చాడు.

## లాభాలతో ముగిసిన మార్కెట్లు

ముంబయి: దేశీయ మార్కెట్లు లాభాల బాటపట్టాయి. ఆసియా మార్కెట్‌లో సానుకూల సంకేతాలు ఇందుకు దోహదపడ్డాయి. రిఫైనరీ, క్యాపిటల్ గూడ్స్, హెల్త్‌కేర్, ఆటో, బ్యాంకింగ్ రంగంలో షేర్లు లాభపడంతో సూచీలు లాభపడ్డాయి. ఉదయం వందకు పైగా పాయింట్ల లాభంతో ప్రారంభమైన సెన్సెక్స్ లాభాల జోరు కొనసాగించింది. ఒక దశలో 237.88 పాయింట్ల లాభాన్ని నమోదు చేసింది. చివరకు 165.87 పాయింట్ల లాభంతో 34,616.64 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా ఉదయం 10,600 వద్ద ప్రారంభమైంది. ఒకానొక సమయంలో 46.20 పాయింట్ల లాభంతో 10,630.90 పాయింట్లకు చేరింది.

# వివేక్ యాదవ్‌కు ఉత్తమ కలెక్టర్ అవార్డు

## ముఖ్యమంత్రి చేతుల మీదుగా బహూకరణ
## పలువురి ప్రశంసలు



విజయనగరం : జిల్లా కలెక్టర్ వివేక్ యాదవ్ సేవలను గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం అరుదైన ఉత్తమ కలెక్టర్ అవార్డుకు ఎంపిక చేసింది. మంగళవారం పంచాయతీరాజ్ దినోత్సవం సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా మండల పేట మండలం ద్వారపూడిలో నిర్వహించిన వేడుకల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ఉత్తమ కలెక్టర్ అవార్డును అందుకున్నారు. ప్రతి ఏటా ఏప్రిల్ 24న జరిగే పంచాయతీరాజ్ దినోత్సవంలో ఉత్తమ సేవలందించిన అధికారులు, సిబ్బందికి అవార్డులను బహూకరిస్తారు. 2017-18 ఆర్థిక సంవత్సరంలో మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అనుసంధానంతో వివిధ శాఖల సమన్వయంతో అనేక పనులు చేపట్టి జిల్లాను ప్రగతిపథంలో నడిపిస్తున్న కలెక్టర్‌కు ఉత్తమ కలెక్టర్ అవార్డు రావడంతో పలువురు జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు కలెక్టర్‌ను ప్రశంసించారు. ముఖ్యమంత్రి మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం అమలులో జిల్లా రాష్ట్రంలో ఉత్తమ ప్రగతి సాధించి వేతనదారులకు సుమారు 2.45 లక్షల పనిదినాలు కల్పించడం ద్వారా మొదటి స్థానం సాధించడంలో కలెక్టర్ కృషి, చొరవ ఉన్నాయి. అదే విధంగా రాష్ట్రతంలోనే అత్యధికంగా వేతనదారులకు 68.24 సగటు పనిదినాలు కల్పించడంలో జిల్లా మొదటిస్థానం సాధించింది. 3.59 లక్షల కుటుంబాలలోని 5.93 లక్షలమంది వేతనదారులకు పని కల్పించడంలో కలెక్టర్ కృతకృత్యులయ్యారు. ఎన్‌టిఆర్ జలసిరి క్రింద 1701 బోరుబావులకు సోలార్ పంపుసెట్లు కల్పించి జిల్లాను ప్రథమ స్థానంలో నిలబెట్టారు. అదే విధంగా 10762 నాడెప్/వర్మి కంపోస్ట్ పిట్‌ల పనులు పూర్తి చేయించి విజయనగరం జిల్లాను మొదటి స్థానానికి చేర్చారు. 83547 కుటుంబాలకు 100 రోజుల పనిదినాలు కల్పించి ఉత్తమ ప్రగతి సాధించడంలో ఎన్‌ఆర్‌ఇజిఎస్ క్రింద ఖర్చయిన 553.88 కోట్ల రూపాయలలో వేతన రూపంలో 311.80 కోట్ల రూపాయలు చెల్లించి ఉత్తమ ప్రగతి సాధించడంలో కలెక్టర్ చొరవతీసుకున్నారు.

10080 పంట సంజీవని పనులు పూర్తిచేయడంలో, 274 చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలు ఏర్పాటు చేయడం కలెక్టర్ కృషి వలనే జరిగింది. అదేవిధంగా ఈ ఆర్థిక సంవత్సరంలో 14550 వ్యక్తిగత మరుగుదొడ్లను ఎన్‌ఆర్‌ఇజిఎస్ పథకం క్రింద నిర్మించారు. ఎన్‌ఆర్‌ఇజిఎస్ అనుసంధానంతో జిల్లాలోని వివిధ శాఖల సమన్వయంతో కన్వర్జెన్సీ క్రింద పండ్ల తోటల పెంపకం, అవెన్యూ ప్లాంటేషన్, వాడవాడలా చంద్రన్నబాట సిసి రోడ్లు, అంగన్వాడీ, గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం, నర్సరీలు, ఊరూరా పశుగ్రాస క్షేత్రాల పెంపకం, పాఠశాలల ఆట స్థలాలు అభివృద్ధి, స్మశానవాటికల అభివృద్ధి, చేప పిల్లల పెంపకం, మల్బరీ ప్లాంటేషన్ తదితర పనులతో పాటు గృహ నిర్మాణంలో 90 పనిదినాలు కల్పించడంలో కలెక్టర్ తీసుకున్న చొరవ ప్రశంసనీయం.

# లారీ డ్రైవర్లకు అవగాహన సదస్సు

- విరామం లేకుండా వాహనాలు నడపొద్దు
- మద్యం సేవించొద్దు.. బీమాలు సకాలంలో చెల్లించండి
- పోర్టు చైర్మన్ కృష్ణబాబు



విశాఖపట్నం : లారీ డ్రైవర్లు విరామం లేకుండా వాహనాలు నడపొద్దని, మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా కూడా ప్రమాదాలు సంభవించే అవకాశం ఎక్కువగా ఉండవచ్చునని పోర్టు ట్రస్ట్ చైర్మన్ ఎం.టి. కృష్ణబాబు పేర్కొన్నారు. 29వ రోడ్డు భద్రతా వారోత్సవాలలో భాగంగా విశాఖపట్నం లారీ ఆపరేటర్ల వెల్ఫేర్ అసోసియేషన్ పోర్టు ఏరియాలో లారీ డ్రైవర్లకు అవగాహన సదస్సు మరియు మెడికల్ క్యాంప్‌ను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లారీ డ్రైవర్లు ప్రమాదాలు జరగకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో తెలిపి వారి ఆరోగ్య పరిస్థితులపై ఎప్పటికప్పుడు మెడికల్ క్యాంప్‌ను నిర్వహించాలని అన్నారు. లారీ డ్రైవర్లు విరామం లేకుండా ప్రయాణం చేయరాదని చెప్తూ చాలా మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతున్నారని, దీనివలన ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతోపాటు వారిపై కూడా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే వాహనాలను కండిషన్‌లో ఉంచుకోవాలన్నారు. సుదూరం ప్రయాణించే లారీలలో ఇద్దరు డ్రైవర్లను నియమించడం శ్రేయస్కరమని యజమానులకు సూచించారు. ముఖ్యంగా అధిక వేగాన్ని నిరోధించాలన్నారు. డ్రైవర్లంతా ఎప్పటికప్పుడు కంటి, రక్త, మధుమేహ పరీక్షలు చేయించుకోవాలన్నారు. ముఖ్యంగా మోటార్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ చట్టములోని నిబంధనలు తప్పనిసరిగా అనుసరించాలన్నారు. పదే పదే ప్రమాదాలు చేసిన డ్రైవర్ల లైసెన్సులను క్రమశిక్షణ కోసమే రద్దు చేస్తున్నట్లు పోర్టు చైర్మన్ కృష్ణబాబు తెలిపారు. గౌరవ అధ్యక్షునిగా పాల్గొన్న కెవిఎస్ మూర్తి మాట్లాడుతూ రహదారి ప్రమాదాలు జరగకుండా తమ వంతు కృషి చేస్తామని డ్రైవర్లు, వాహన యజమానులు ముందుండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపులో ఉప రవాణా కమిషనర్ డాక్టర్ వెంకటేశ్వరరావు ప్రారంభిస్తూ అందరు మెడికల్ డ్రైవర్లు తప్పని సరిగా టెస్ట్‌లు చేయించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబర్చిన డ్రైవర్లకు పోర్టు ట్రస్ట్ చైర్మన్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిఓ ఎహెచ్ ఖాన్, గౌరవ అధ్యక్షుడు మరియు లారీ ఆపరేటర్ల వెల్ఫేర్ అసోసియేషన్, విశాఖపట్నం పి.లక్ష్మినారాయణ, పి. వెంకటరాజు సెక్రటరీ, బి. సూరిబాబు ట్రెజరర్, ప్రెసిడెంట్ సిహెచ్ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.




# విశాఖ ఉక్కుకు వినియోగదారులే కొండంత బలం

## - ఉక్కు సి.యం.డి మధుసూధన్

గాజువాక: ఆర్‌ఐఎన్‌ఎల్ విశాఖ ఉక్కుకు వినియోగదారులే కొండంత బలమని సంస్థ సి.యం.డి మధుసూదన్ పేర్కొన్నారు. మంగళవారం ఉక్కునగరంలో జరిగిన 'ఆల్ ఇండియా కస్టమర్స్ మీట్-2018' లో ముఖ్యఅతిథిగా మధుసూదన్ పాల్గొని మాట్లాడుతూ ఆర్‌ఐఎన్‌ఎల్ సుదీర్ఘ ప్రయాణంలో ఉక్కు ఉత్పత్తులు, అమ్మకాలు, ఎగుమతులలో వినియోగదారుల పాత్ర కీలకమన్నారు. ఆర్‌ఐఎన్‌ఎల్ ఉత్పుత్తులను దేశవ్యాప్తంగా ఎక్స్‌పోర్టు చేయడంలో వినియోగదారులల పాత్ర అభినందనీయమని అన్నారు. ఆర్‌ఐఎన్‌ఎల్ సంస్థ వినియోగదారులతో ఎల్లప్పుడూ స్నేహభావంతో పాటు సత్సంబంధాలను కొనసాగిస్తూ ఆర్‌ఐఎన్‌ఎల్ ను మరింత ప్రగతిపదంలో తీసుకెళ్ళేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రొవిషనల్ టర్నోవర్ రూ. 16,500 కోట్లును 2017-2018 ఆర్థిక సంవత్సరంలో సాధించడం జరిగిందన్నారు. ఉక్కు విస్తరణ విభాగాలను పూర్తి చేసుకోవడంతో పాటు ఆధునీకరణ పనులు పూర్తి చేసికొని 7.3మిలియన్ టన్నుల సామర్ధ్యానికి చేరుకొవడం జరిగిందన్నారు. 2018-2019లో ఆర్.ఐ.ఎన్.ఎల్ లో నూతన ఉత్పత్తుల ప్రక్రియను పూర్తి చేసుకొని మరింత ముందుకు పోతుందన్నారు. ఈ సమావేశంలో సంస్థ డైరెక్టర్లు పి.రేచౌదరి, పి.కె.రథ్, వి.వి.వేణుగోపాల్‌రావు, జనరల్ మేనేజర్ (మార్కెటింగ్ ఎస్.కె.చక్రభర్తీ, ఉక్కు సీనియర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 'హోదా' సాధించేవరకు

# పోరాటం సాగిస్తాం ....

- కేంద్ర మోసాన్ని యువత తెలుసుకోవాలి ..
- రాష్ట్రాభివృద్ధికి ప్రత్యేక హోదా అవసరం
- సైకిల్ ర్యాలీ ప్రారంభించిన ప్రభుత్వ విప్. ఎమ్మెల్యే గణబాబు



కంచరపాలెం: ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యక హోదా సాధించేవరకు తమ పోరాటం సాగిస్తామని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే , ప్రభుత్వ విప్ గణబాబు స్పష్టం చేశారు. ఈమేరకు టీడీపి 41వ వార్డు అద్యక్షుడు పెంటకోట త్రినాధ్ రావు, విశాఖ అర్బన్ టిడిపి యూత్ సెక్రటరీ, 41వ వార్డు యువ నాయకుడు కార్తీక్ కుట్టా, వార్డు నాయకుడు పెంటకోట అజయ్‌బాబు ఆధ్వర్యంలో రాష్ట్రానికి ప్రత్యేక హోదా కోరుతూ మంగళవారం ఐ.టి.ఐ కూడలి ప్రధాన రహదారి వద్ద నిర్వహించిన సైకిల్ ర్యాలీలో ఎమ్మెల్యే గణబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజేపి ప్రభుత్వం ఆంధ్ర రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించేందుకు నిర్లక్ష్యం



వహిస్తోందని ఆరోపించారు. సొంత ప్రయోజనాల గురించి కాంగ్రెస్ పార్టీ తెలుగు రాష్ట్రాలని విడదీస్తే బిజేపి అధికారంలోకి వస్తే ఆంధ్ర రాష్ట్రానికి న్యాయం చేకూరేలా ప్రత్యేక హోదా కల్పిస్తామని హామీ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేసారు. ముఖ్యంగా ప్రత్యేక హెూదా గురించి యువత అవగాహన కలిగి ఉండి, హెూ దా ప్రయోజనాలతోనే రాష్ట్రాభివృద్ధి జరుగుతుందని ఆయన తెలియజేశారు. ఇప్పటికైన తెలుగు ప్రజల మనోభావాలను అర్థం చేసుకొని రాష్ట్రానికి ప్రత్యేక దాతో పాటుగా విశాఖకు రైల్వే జోన్ కల్పించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కార్తీక్ కుట్టా యువసేన సభ్యులు, తెలుగు యువత సభ్యులు, వార్డు నాయకులు అజయ్ బాబు, పోతల నాయుడు, పి.వి. రమణ, నగల అప్పలరాజు టీడీపి కార్యకర్తలు, స్థానికులు అధిక సంఖ్యలో సైకిల్ ర్యాలీలో పాల్గొన్నారు.




VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 K Phone : 2564353, Fax : 0891-2569004 K e-mail: vijayabhanudaily@gmail.com

# చిత్రభాను

## భరత్ అనే నేను చిత్రంలో కొత్త సీన్లు.. మళ్లీ వెళ్లాల్సిందే!!



టాలీవుడ్‌లో అసలు సిసలు సినిమా సందడి నడుస్తోంది. నిజానికి సంక్రాంతి సీజన్‌లో మూవీ హంగామా ఎక్కువగా ఉంటుంది. అయితే 2018 సంక్రాంతి సీజన్‌లో విడుదలైన పెద్ద చిత్రాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పరచడంతో సమ్మర్ సీజన్ కోసం ఎదురుచూశారు సినీ ప్రేక్షకులు. అయితే ఈసారి ప్రేక్షకుల అంచనాలను రెట్టింపుచూస్తూ విడుదలైన రంగస్థలం, భరత్ అనే నేను చిత్రాలు బాక్సాఫీస్ వద్ద బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ హిట్ చిత్రాలుగా నిలిచాయి. మార్చి 30 న రంగస్థలం విడుదల కాగా.. గత శుక్రవారం (ఏప్రిల్ 20) విడుదలైన భరత్ అనే నేను మహేష్ కెరియర్‌లోనే అత్యధిక వసూళ్లను సాధించిన చిత్రంగా రికార్డులు నమోదు చేస్తూ దూసుకుపోతుంది. మఖ్యమంత్రిగా మహేష్ బాబు నటనకు ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. పొలిటికల్ బ్యాక్‌డ్రాప్ మూవీకి తనదైన శైలిలో దర్శకుడు కొరటాల కమర్షియల్ హంగుల్ని జోడించడంతో భరత్ అనే నేను సూపర్ హిట్ టాక్‌ను సొంతం చేసుకుంది. ఇక ఈ మూవీకి కొనసాగింపుగా భరత్ అనే నేను పార్ట్ 2 రాబోతుందనే వార్తల నేపథ్యంలో ఈ సినిమాకి మరికొన్ని సీన్లను కలుపుతున్నట్టు ప్రకటించారు దర్శకుడు కొరటాల శివ.

## కమెడియన్ రాజ్‌పాల్ యాదవ్‌కు ఆర్నెళ్ల జైలు



బాలీవుడ్ కమేడియన్ రాజ్‌పాల్ యాదవ్‌కు ఢిల్లీ కోర్టు ఆరు నెలల జైలు శిక్ష విధించింది. దీంతో పాటు రూ. 11.2 కోట్ల జరిమానా విధించింది. రాజ్‌పాల్ భార్య రాధ యాదవ్‌కు కూడా రూ. 70 లక్షల జరిమానాను విధించింది. ఢిల్లీకి చెందిన వ్యాపారవేత్త ఎమ్‌జీ అగర్వాల్ దగ్గర నుంచి తీసుకున్న రూ. 5 కోట్ల అప్పును తిరిగి చెల్లించని కేసులో కోర్టు ఈ శిక్ష విధించింది. అనంతరం రాజ్‌పాల్‌కు రూ. 50,000 వ్యక్తిగత పూచీకత్తుపై బెయిల్ మంజూరు చేశారు. రాజ్‌పాల్ 2010లో ఆట పాట లాపాట సినిమా కోసం ఢిల్లీకి చెందిన ఎమ్‌జీ అగర్వాల్ (మురళీ ప్రాజెక్ట్ కంపెనీ యజమాని) దగ్గర నుంచి రూ. 5 కోట్ల రూపాయలు అప్పుగా తీసుకున్నాడు. ఈ సినిమాను తానే నటిస్తూ దర్శకత్వం వహించాలనుకున్నాడు. తీసుకున్న మొత్తాన్ని వడ్డీతో కలిపి 2011 డిసెంబర్ 3 నాటికి తిరిగి చెల్లిస్తానని మాట ఇచ్చాడు. అయితే.. సినిమా కార్యరూపం దాల్చకపోవడంతో చేసిన అప్పు సకాలంలో చెల్లించలేకపోయాడు. సదరు వ్యాపారవేత్త రాజ్పాల్ దంపతులపై పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదైంది. విచారణ జరిపిన ఢిల్లీ హైకోర్టు అప్పు చెల్లించడానికి ఈ దంపతులకి చాలా అవకాశాలు ఇచ్చింది. కానీ వారు అప్పు చెల్లించలేదు. దీంతో తుది తీర్పు వెలువరిచింది.

## నాన్న పాత్రలో నటించడం అదృష్టం!

*నటన, రాజకీయాలపరంగా నాన్నగారే నాకు స్ఫూర్తి. అనుకరించేవాడు కాదు జీవించేవాడే నిజమైన వారసుడు అని నాన్న ఎప్పుడూ చెబుతుండేవారు. పాత్ర ఏదైనా ఆయన్ని స్మరించుకుంటూ అందులో ఒదిగిపోతుంటాను అని అన్నారు బాలకృష్ణ. ఆయన కథానాయకుడిగా నటించిన చిత్రం జై సింహా. కె. ఎస్.రవికుమార్ దర్శకత్వం వహించారు. సి. కల్యాణ్ నిర్మించారు. ఈ చిత్ర శతదినోత్సవ వేడుక ఆదివారం ఏపీలోని చిలకలూరిపేటలో జరిగింది. బాలకృష్ణ మాట్లాడుతూ నాన్న మాదిరిగానే తెలుగు ప్రేక్షకులు నన్ను ఆదరిస్తున్నారు. పౌరాణికం, జానపదంతో పాటు అన్ని రకాల పాత్రల్ని పోషించే అవకాశాన్ని నాకు ఇచ్చారు. ప్రేక్షకుల ఆశీర్వాద బలమే మంచి పాత్రలు చేయడానికి నాలో స్ఫూర్తిని నింపుతున్నది. ఏమిచ్చినా వారి రుణం తీర్చుకోలేను. సమిష్టి కృషికి దక్కిన విజయమిది. ట్రెండ్‌ను బట్టి కాకుండా కథను నమ్మి ఈ సినిమా చేశాం. నాన్న జీవిత చరిత్ర భావితరాలకు స్ఫూర్తిగా నిలవాలన్న ఆశయంతోనే ఆయన జీవిత కథా చిత్రాన్ని మొదలుపెట్టాను. తండ్రి పాత్రలో నటించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నాను అని అన్నారు. బాలకృష్ణతో మే నెలలో మరో సినిమాను ప్రారంభిస్తామని, వచ్చే ఏడాది సంక్రాంతికి ఈ సినిమాను విడుదలచేస్తామని సి. కల్యాణ్ చెప్పారు.*




## ఒక్కరోజులో జరిగే కథ?



ఎన్టీఆర్, రామ్‌చరణ్ కథానాయకులుగా అగ్ర దర్శకుడు రాజమౌళి భారీ మల్టీస్టారర్ చిత్రాన్ని చేయబోతున్న విషయం తెలిసిందే. ఈ సంవత్సరాంతంలో ఈ చిత్రాన్ని సెట్స్‌మీదకు తీసుకొస్తామని ఇటీవల నిర్మాత డి.వి.వి.దానయ్య ప్రకటించారు. ఈ మధ్యే చిత్ర బృందం ముగ్గురి కలయికను స్ఫురించేలా ఆర్.ఆర్.ఆర్ అనే మూడు ఇంగ్లీష్ అక్షరాల లోగోతో కూడిన వీడియోను విడుదల చేసింది. తాజాగా ఈ చిత్రానికి సంబంధించిన సబ్జెక్ట్ గురించి ఆసక్తికరమైన కథనాలు వినిపిస్తున్నాయి. విశ్వసనీయ వర్గాల సమాచారం ప్రకారం ఒక్కరోజు వ్యవధిలో జరిగే సంఘటనల సమాహారంగా ఈ చిత్ర కథాంశం వుంటుందని చెబుతున్నారు. ప్రథమార్థంలో రామ్‌చరణ్, ద్వితీయార్థంలో ఎన్టీఆర్ పాత్రలు కీలకంగా ఉంటాయని అంటున్నారు. అనూహ్య మలుపులతో ఉత్కంఠభరితంగా సాగే ఇతివృత్తమిదని సమాచారం. భారతీయ సినీ పరిశ్రమలో ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణులు ఈ సినిమా కోసం పనిచేయబోతున్నారు. ప్రస్తుతం ఈ చిత్రానికి సంబంధించిన పూర్వనిర్మాణ కార్యక్రమాలు జరుగుతున్నాయి. దాదాపు 250కోట్ల భారీ బడ్జెట్‌తో ఈ చిత్రాన్ని తెరకెక్కించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం.

## రూ.16వేల కోట్ల లోటు బడ్జెట్‌తో రూ.లక్ష కోట్ల అప్పుతో విభజించారు

- పసిబిడ్డ ఏపీని చక్కగా సాకుతామని హామీలిచ్చారు
- నీళ్ళు, మట్టితో సరిపెట్టారు
- వైసీపీ ది బిజెపీతో లోపాయికారి రాజకీయం
- నాలుగేళ్ళు గడిచినా హోదా ఇవ్వలేదు - విభజన హామీలను అమలు చేయలేదు
- అందుకే ముఖ్యమంత్రి ధర్మపోరాట దీక్ష చేసారు
- తుమ్మలపాలెం సైకిల్ యాత్రలో మంత్రి దేవినేని ఉమా

ఇబ్రహీంపట్నం : చక్కని స్వర్ణాంధ్రప్రదేశ్ ను విభజింపవద్దని తెలుగు ప్రజలు ఎంత మొత్తుకున్నా ఆనాటి కేంద్ర కాంగ్రెస్ పార్టీ బుల్డోజర్ లాగా వ్యవహరించి రాష్ట్రాన్ని ముక్కలు చేసిందని ఏపి జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. మంగళవారంనాడు ఇబ్రహీంపట్నం మండలం తుమ్మలపాలెం గ్రామంలో ప్రత్యేక హోదా, విభజన హామీల అమలుకోసం ఆయన సైకిల్ యాత్ర చేపట్టారు. ఉత్సహాంగా జరిగిన ఈ సైకిల్ యాత్రలో మంత్రి ఉమా మాట్లాడుతూ, 16వేల కోట్ల రూపాయలు లోటు బడ్జెట్ తో, రూ.లక్ష కోట్ల రూపాయల అప్పుతో గత కేంద్ర ప్రభుత్వం అన్యాయం చేసిందని తెలిపారు. నెలల కూడా నిండని పసికందును కాపాడుకునేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధతో ఒక్కో అడుగు ముందుకేస్తున్నట్లు తెలిపారు. పసిబిడ్డను కాపాడుతామని, పసిబిడ్డ నడకకు సాయం చేస్తామన్న మోదీ ప్రభుత్వం మట్టి, నీళ్ళను తప్ప ఏమీ ఇవ్వలేదని ఆరోపించారు. తెలుగు ప్రజలు దేశంలో అగ్రగామిగా ఎదుగుతారని, ఏపీ గుజరాత్ ను మించిపోతుందని భయపడ్డ మోదీ విభజన హామీలన్నింటినీ తొక్కిపట్టారని ఆరోపించారు. ప్రత్యేక హోదా కోసం పోరాడుతున్నట్లు చెపుతున్న వైయస్ఆర్సీపీ పార్టీ బీజేపీతో లోపాయికారీ ఒప్పందం చేసుకుందని విమర్శించారు. నాలుగేళ్లు గడిచినా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక హోదాను, విభజన హామీలను అమలు చేయనందునే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ధర్మపోరాట దీక్షకు దిగినట్లు మంత్రి ఉమా తెలిపారు. ప్రత్యేక హోదాను, విభజన హామీలను సాధించే దమ్ము ఒక్క తెలుగుదేశం పార్టీకీ ఉందని చెప్పారు. మోదీ ప్రభుత్వం చేసిన మోసానికి నిరసనగా కేంద్రంలోని తెలుగుదేశం పార్టీ మంత్రులు రాజీనామా చేసారని, ఎన్డీయే నుంచి కూడా తెలుగుదేశం పార్టీ బయటకొచ్చినట్లు తెలిపారు. ఏలాంటి కుయుక్తుల రాజకీయం లేకుండా విభజన హామీల అమలు కోసం చంద్రబాబు నాయుడు కఠోరమైన పోరాటం చేసేందుకు నిర్ణయించుకున్నట్లు



చెప్పారు. ప్రతిపక్ష పార్టీల కల్లబొల్లి మాటలను ప్రజలు గమనించాలని, రాష్ట్ర బాగుకోసం ముఖ్యంమంత్రికి అండగా నిలవాలని మంత్రి ఉమా పిలుపునిచ్చారు.



*పంచాయతీ రాజ్ దినోత్సవం 2018 సందర్భంగా కశింకోట మండలంలో ఉత్తమ సేవలు అందించినందుకు జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, పార్లమెంట్ సభ్యులు హరిబాబు, లాలం భవాని భాస్కర్, ఛైర్‌పర్సన్ జిల్లా పరిషత్ వారి చేతుల మీదుగా ఉత్మమ అవార్డు పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రతిభా అవార్డు గ్రహీత శ్రీమతి పంచదార్ల లక్ష్మీ అందరికీ కృతజ్ఞతలు తెలిపియున్నారు.*

## సైకిల్ యాత్ర, అభివృద్ధి పనులకు శంకుస్థాపన

భీమునిపట్నం: మంగళవారం భీమిలి నియోజకవర్గ ఇన్చార్జి విజయ్ బాబు తగరపువలస లో సైకిల్ యాత్ర నిర్వహించారు. అనం తరం ఆయన తగరపువలస లో బాసర కళాశాల వద్ద పైప్ లైన్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భీమిలి తగరపువలస టి.డి.పి డివిజన్ ప్రెసిడెంట్ లు గంటా నూకరాజు, కొప్పల రమేష్, రవ్వ వెంకట్రావు, కొప్పల కృష్ణ, జిల్లా కమిటీ ఉపాధ్యక్షులు గాడు వెంకటప్పడు, గాడు సన్యాసినాయ్డు, పి.యోగి, గిడుతూరి.శ్రీనివాసరావు ,, తమ్మిన సూరిబాబు గారు, జన్మభూమి కమిటీ సభ్యులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## చంద్రన్న బీమా పరిహారం అందచేత

భీమునిపట్నం: మంగళవారం 23 వార్డు లో మరణించిన తొడుగు శ్యామలమ్మ 58 కి చంద్రన్న భీమా పథకం ద్వారా ఆమె భర్త ఎల్లాజీకి ముప్పయి వేలు రూపాయులు బాండు భీమిలి, టి.డి.పి.జోన్ అధ్యక్షులు గంటా.నూకరాజు,గాడు సన్యాసినాయుడు అందజేసారు.ఈ కార్యక్రమం లో చంద్రన్న భీమా మిత్ర సభ్యురాలు పోతిన .వెంకటలక్ష్మి,జన్మభూమి కమిటీ సభ్యులు అప్పికొండ నూకరాజు, జె.మురళి, జి.రాజు, గిడుతూరి.శ్రీనివాసరావు,డి.వెంకటేష్ ,వి.పోతురాజు, తదీతరులు పాలుగున్నారు.

## భీమిలి మండలానికి 8 ప్రతిభా పురస్కారాలు

భీమునిపట్నం: జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం సందర్భంగా భీమిలి మండలం నకు 8 ప్రతిభా పురస్కారాలు లభించినట్లు భీమిలి ఎంపిపి యరబాల కృష్ణవేణి తెలిపారు. మంగళవారం స్థానిక ఎమ్డీవో కార్యాలయంలో జాతీయ పంచాయతీ రాజ్ దినోత్సవం 73వ రాజ్యాంగ సవరణ సందర్భంగా మండలం లోని అమనాం, కాపులుప్పాడ్, దాకమర్రి పంచాయతీ కార్యదర్శులకు, అమనాం, కాపులుప్పాడ సర్పంచ్ లకు, అమనాం ఎంపిటిసి కు, భీమిలి ఎమ్డీవో లకు జిల్లా యజమాన్యం నిర్వహించిన పంచాయతీ రాజ్ దినోత్సవం లో ప్రతిభా పురస్కారాలు లభించినట్లు తెలిపారు. ఘనవ్యర్థాల షెడ్ నిర్మాణం, సిసి రోడ్ల నిర్మాణం, ఓడిఎఫ్, సామూహిక మరుగుదొడ్ల నిర్మాణంనకుగాను ఈ ప్రతిభా పురస్కారాలు లభించినట్లు ఎంపిపి తెలిపారు. స్థానిక ఎమ్డీవో కె.హరిప్రసాద్ జాయింట్ కలెక్టర్ సృజన చేతులమీదుగా ఈ పురస్కారం తీసుకున్నట్లు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సరగడ అప్పారావు,విస్తరణాధికారి కుమార్, భీమిలి రూరల్ మండలం అధ్యక్షుడు డిఎన్ఎ రాజు, టీడీపీ నాయకులు అనీల్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## హత్యా నేరంపై ముగ్గురు నిందితులు అరెస్ట్

భీమునిపట్నం: హత్యానేరం క్రింద ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపించినట్లు ఎసిపి నాగేశ్వరరావు చెప్పారు. భీమిలి పోలీస్ స్టేషన్ ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత గురువారం రాత్రి చెన్నా హరిప్రసాద్ ఇంట్లో పండుగ సందర్భంగా ఆరోజు రాత్రి హరి ప్రసాద్ మద్యం తాగి తన ఇంటికి వస్తుండగా తన ఇంటి ఆవరణలో పాత నేరస్థులు చొక్కా నరేష్(34),రాగతి అప్పలరాజు అలియాస్ చార్లెస్(20),నక్కెళ్ళ రాంబాబు(19) లు కత్తితో పొడిచి పారిపోయారు.

దాంతో హరి ప్రసాద్ ను విశాఖ కెజిహెచ్ కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. అయితే హరి ప్రసాద్ మృతి కి కారణమైన నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా గతంలో విశాఖ లో రౌడీ షీటర్ వద్ద హరిప్రసాద్ ఉండేవాడనీ నిందితులకు ఇతనికి వచ్చే గొడవ కారణంగా ఈ హత్య జరిగినట్లు ఎసిపి వెల్లడించారు. హత్యకు కారణమైన నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు ఎసిపి నాగేశ్వరరావు చెప్పారు.

ఇంకా ఈ సమావేశంలో ఇన్ ఛార్జ్ సి.ఐ కె.ఈశ్వర్రావు, ఎస్. ఐ.లు శ్రీనివాసరావు, సి.హెచ్ వాసునాయుడు తదితరులు పాల్గొన్నారు

## సత్యదేవుని కళ్యాణానికి వరుణదేవుని ఆనందోత్సవం

అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రం అన్నవరం శ్రీ వీర వేంకట సత్యనారాయణ స్వామి వారి దివ్య కళ్యాణ మహోత్సవములు నేటి నుండి ప్రారంభం.అయితే శ్రీ స్వామి వారి కళ్యాణోత్సవంలో భాగంగా మంగళవారం సాయంత్రం కురిసిన వర్షానికి రత్నగిరి కొండ పై ఆలయ సిబ్బంది భక్తులు ఈ వారం రోజులు వేడికి ఒక్కసారిగా వర్షము కురవడంతో వాతావరణం చల్లబడింది

అయితే సత్యదేవుని కళ్యాణశీ ఏర్పాట్లు చూడడానికి సాక్షాత్తు ఆ వరుణదేవుడే దిగి వచ్చాడు అని భక్తులు గ్రామస్తులు అనుకుంటున్నారు.ఈ రోజు సాయంత్రం 4:00 గం.లకు స్వామి అమ్మవారులను పెళ్ళికొడుకు పెళ్లికుమార్తెలను చేస్తారు. రాత్రి 7:00 గం.ల ప్రాంతంలో ఎదుర్కోలోత్సవ కార్యక్రమం చేస్తారని దేవస్థానం అధికారులు తెలిపారు.